# RRDS GOVERNMENT DEGREE COLLEGE, BHIMAVARAM

## NEWS PAPER CLIPINGS

## 2024-25

### ఆర్.ఆర్.డి.ఎస్ లో పోటీ పరీక్షలకు కోచింగ్ క్లాసులు ప్రారంభం

భీమవరం జనవరి 3 (ఎర్లిపోస్ట్) : కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అధ్వర్యంలో జరిగే పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో పోటీ పరీక్షల పరీక్ష కేంద్రమును ప్రారంభించారు. ఈ కేంద్రము ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలతో పాటు ఎస్.ఎస్. సి. ఆర్.ఆర్. బి, సివిల్ పరీక్షలకు ఉపయోగపడేలా కళాశాల అధ్యాపకులతో పాటు నిపుణులతో శిక్షణ ఇస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన తెలిపారు. ఈ అవకాశాన్ని ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాల విద్యార్థులే కాక డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కోచింగ్ క్లాసులు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎన్.ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ వాణి, కామర్స్ విభాగాదిపతి లక్ష్మి కాంతం, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి అరవింద స్వామి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, అమూల్యరావు, సత్యనారాయణ, లైబ్రేరియన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

---

విశాలాంధ్ర

...చూపుతున్నారని వీరు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ఇచ్చిన శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని, వీరు తమ ప్రతిభతో సెమీఫైనల్‌కు చేరుకున్నారని వీరు తెలిపారు.

### స్వామి వివేకానంద జయంతి

**విశాలాంధ్ర -భీమవరం:** స్వామి వివేకానంద స్ఫూర్తితో భారత నిర్మాణంలో యువత నడుం బిగించాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగో ప్రసంగం చిరస్మరణీయమని ప్రశంసించారు. వివేకానంద మార్గం అనుసరణీయమని యువత మేలుకొని ముందడుగు వేయాలని ప్రిన్సిపాల్ కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, ధనుంజయ్, పి.అమూల్యరావు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమవరం

● భీమవరం ● ఉండి



## పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు

[illegible]

# విజ్ఞతతో ఓటేస్తే ఉజ్వల భవిత

### ఈనాడు- ఈటీవీ, ఈటీవీ భారత్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు

[illegible]






ఈవీఎం పని తీరు తెలుసుకుంటున్న విద్యార్థులు, అధ్యాపకులు

వజ్రాయుధం



[illegible]

ఈవీఎం వినియోగంపై..



[illegible]

# ఓటే వజ్రాయుధం

### ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ఉండి (భీమవరం పట్టణం), ఆకివీడు, భీమవరం సాంస్కృతికం, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలని జిల్లా పంచాయతీ అధికారి, ఓటర్ల నమోదు అధికారి జి.వి.వి.కె మల్లికార్జునరావు అన్నారు. ఉండి రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమన్నారు.

**మంచి నాయకులను ఎన్నుకోండి..** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని, ప్రలోభాలకు లొంగకుండా రానున్న ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంఈవో-2 సీతారామయ్య ఓటర్లకు సూచించారు. ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లను సత్కరించారు. ఆకివీడు పరిధిలోని పలు పాఠశాలల్లో, మండలంలోని పెదకాపవరం, చినకాపవరం, అప్పారావుపేట, గుమ్ములూరు, తరటావ, కోళ్లపర్రు, రాజులపేట, కాళింగగూడెం, చినమిల్లిపాడు, సిద్ధాపురం, దుంపగడప, మందపాడు, చెరుకుమిల్లి, అయిభీమవరం, కుప్పనపూడి, అజ్జమూరు తదితర గ్రామ సచివాలయాల వద్ద, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఓటు విలువ తెలియజేశారు. ★ క్విట్ ఇండియా స్తూపం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలువురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. ఎస్‌టీవో అల్లూరి రవివర్మ, పింఛనర్ల సంఘం అధ్యక్షుడు గాతల జేమ్స్, కె.సత్యనారాయణరాజు, కోటేశ్వరరావు, నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు. దేశ భవిష్యత్తు మార్చేది యువత అని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన ప్రదర్శన చేశారు.



ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు




ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

స్పష్టంగా

## నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య కొనసాగాలి



మాట్లాడుతున్న కృష్ణభాస్కర్

భీమవరం: నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య కొనసాగినప్పుడే వికసిత భారత సాధ్యమవుతుందని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ జాతీయ శిక్షకుడు జేఎస్‌కే కృష్ణభాస్కర్ అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన ఇంటర్న్‌షిప్ వర్క్‌షాప్, నైపుణ్య శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, దీనికి నూతన జాతీయ విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు. కార్యక్రమంలో కావలి మాని, పి.మధు, కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, ఎస్కే ట్రావెల్స్ అధినేత పి.కృష్ణంరాజు, జి.ఉమామహేశ్వరి, పి.అరవిందస్వామి, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బయ్యమ్మకు ఆరుగురు సంతానం. ఆమె మంత్రసానిగా, ఆశ వర్కర్ గా ప్రజలకు అందించిన సేవలను నెమరు వేసు కున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## వికసిత్ భారత్ సాధించాలి

**విశాలాంధ్ర -భీమవరం:** నైపుణ్యాభివృద్ధికి ఉన్నత విద్యలో కేంద్ర జాతీయ విద్యా విధానంలో పలు చర్యలు చేపట్టిందని వాటిని అందిపుచ్చుకున్నప్పుడే వికసిత్ భారత్ మన ముంగిట ఉంటుందని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ జాతీయ శిక్షకులు జె.కృష్ణ భాస్కర్ అన్నారు. ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్ షిప్ వర్క్ షాపు బుధవారం నిర్వహిం చారు.



ఈ సందర్భంగా కృష్ణభాస్కర్ మాట్లా డుతూ డిగ్రీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని దీనికై నూతన జాతీయ విద్యా విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు సృజనాత్మక శక్తులను తీర్చిదిద్దుకుని కెరీర్లో ఎదగాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భీమవరం శాఖ అధ్యక్షుడు పేరిచర్ల కృష్ణంరాజు, కెమిస్ట్రీ లాబొరేటరీస్ అధినేత డాక్టర్ పి మధు, జేసీఐ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ విష్ణు, కో ఆర్డినేటర్ మీనా దీప్తి, జి.ఉమా మహేశ్వరి, డాక్టర్ కె.అరవింద స్వామి, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ రాజశేఖర్, జె. కుమారి, సిహెచ్ సత్యనారాయణ, పి. అమూల్య రావు, ధనుంజయ, నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, KANUMURI VENKATA BABU VARA PRASAD RAJU (NEW NAME), S/o KANUMURI SATYANARAYANA RAJU, Previously called KANUMURI PRASAD RAJU (OLD NAME), Resident of 4-79, Sobhanadripuram, Bhyravapatnam Village, Mandavalli Mandal, Krishna District, A.P Now Changed my namefrom KANUMURI PRASAD RAJU (OLD NAME) to KANUMURI VENKATA BABU VARA PRASAD RAJU (NEW NAME) Today onwards Use my New Name for all further Transactions.

# సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి



**రాజానగరం, ప్రభ న్యూస్ :** విద్యార్థులు, అధ్యాపకులు విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సమాజహితంగా జీవించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం ఆదికవి నన్నయ యూనివర్శిటీ కన్వెన్షన్ సెంటర్ లో బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రో ఎడ్యుకేషన్ బి.సి.డి.ఈ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణ కళాశాలలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి బి.సి.డి.ఈ ప్రతినిధులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై బి.సి.డి.ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బి.సి.డి.ఈ కాలేజ్ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ అంబాసిడర్స్ కు అవగాహన కల్పించి విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. యువతను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసి సమాజహితమైన కార్యక్రమాలు నిర్వహించడం ప్రధాన లక్ష్యంతో బి.సి.డి.ఈ పని చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో ఉన్నత విద్యలో ప్రవేశపెట్టిన కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుకు అవసరమైన వనరులను, అంశాలను విద్యార్థి లోకానికి పరిచయం చేయడానికి మరియు ఆయా అంశాలపై పూర్తి అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. బి.సి.డి.ఈ సెక్రటరీ, సీఈఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్.దేవకుమార్, బి.సి.డి.ఈ కన్సల్టెంట్ కె.సిమ్రాన్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న తరుణంలో విద్యార్థులు తమవంతు సహకారాన్ని అందించి ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ , బి.సి.డి.ఈ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా.వి.జగన్మోహనరెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

## 13న ఉద్యోగ మేళా

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ కెరియర్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 13న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ చదివిన యువత అర్హులని కళాశాల ప్రిన్సిపల్ ప్రసూన, జిల్లా ఉపాధి అధికారి మధు భూషణంరావు తెలిపారు.

Date : 11/02/2024 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo :

విశాలాంధ్ర

## ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం

**విశాలాంధ్ర -భీమవరం:** విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ఆర్. ఆర్. డి. ఎస్. ప్రభుత్వ కళాశాలలో చేపడుతున్న కార్యక్ర మాలు ప్రశంసనీయమని జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణ రావు అన్నారు. కేంద్ర శ్రామిక మంత్రిత్వ శాఖ అనుబంధ నేషనల్ కెరీర్ సంస్థ అధ్వర్యంలో మంగళవారం ఆర్.ఆర్.డి.ఎస్.



కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఓపెన్ డే ద్వారా ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహించి డిగ్రీలో వారికి ఇస్తున్న శిక్షణ అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన మాట్లాడుతూ తమ కళాశాలలో ఓపెన్ డే జరుగుతున్న రోజునే మెగా జాబ్ మేళా జరగడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను తమ కళాశాలలో ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చుదిద్దుతున్న తీరును ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులకు నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీ కాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, లైబ్రేరియన్ నరసింహారావు, పి.అమూల్యరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్య ఉందని.. బీూ నకరణ

## అమ్మ భాషే అమృతం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** ఎంతటి వారైనా తమ భావాలను మాతృభాషలో మాత్రమే సమర్థంగా వ్యక్తీకరించగలరు. సున్నితమైన ప్రేమ, అప్యాయతలను పంచడం అమ్మభాషతోనే సాధ్యం. నేడు మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మన మాతృభాష తెలుగు పరిరక్షణకు వంతు కృషి చేస్తున్న వారిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

### సదస్సులతో అవగాహన..



శ్రీనివాసరావు

భీమవరం పట్టణంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి కాకుమాని శ్రీనివాసరావు తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. కేంద్ర సాహిత్య ఆకాడమీ నిర్వహించిన సదస్సుల్లో కథా సాహిత్యంపై ఉపన్యాసాలు ఇచ్చారు. తెలుగు తియ్యదనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా కొన్ని రచనలు చేశారు.



అధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పల్లవి దుర్గ

**వక్తృత్వంలో దిట్ట..** భీమవరం ఏఆర్‌కేఆర్ పురపాలకోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి. పల్లవి దుర్గ వక్తృత్వంలో దిట్ట. పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో చక్కటి తెలుగు పదాలతో ఉపన్యసించి బహుమతి అందుకున్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి జిల్లా అధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంది.

## తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలి

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలని రచయిత, తెలుగు పండితుడు కలిగొట్ల గోపాలశర్మ కోరారు. విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవాన్ని మంగళవారం వీరమ్మపార్కు ఆవరణలో నిర్వహించారు. విద్యార్థులతో ప్రదర్శన, తెలుగుతల్లి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 26వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు కన్వీనర్ సీహెచ్ రంగసాయి తెలిపారు. అరసవల్లి సుబ్రహ్మణ్యం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తెలుగుతల్లి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, నిర్వాహకులు

# మాతృభాషే మహోన్నతం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** మాతృభాష మహోన్నతమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని భీమవరంలోని ఝాన్సీ లక్ష్మీబాయి బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఔన్నత్యంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి శతక పుస్తకాలను బహూకరించారు.

● మాతృభాష సాంస్కృతిక, వైజ్ఞానిక వారసత్వాన్ని తరువాతి తరాలకు అందించే సాధనమని పద్యకవి ఎం.నాగరాజు అన్నారు. భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే:** అమ్మ భాషలో పట్టు సాధిస్తే పర భాషలను అలవోకగా నేర్చుకోవచ్చని శతకకర్త, కవి, తెలుగు ఉపాధ్యాయుడు పెంకి విజయకుమార్ పేర్కొన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని దుంపగడప ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌టీహెచ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తెలుగు పఠనం, లేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



భీమవరం: ప్రముఖ కవుల చిత్రపటాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



దుంపగడప: బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

## భీమవరం వాసులకు పురస్కారాలు

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏపీ సాహిత్య అకాడమీ సహకారంతో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురికి జాతీయ ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. భీమవరం పట్టణానికి చెందిన కొయ్యాన పద్మావతి, చెరుకువాడ రంగసాయి ఈ పురస్కారాలు అందుకున్నారు. సామాజిక సేవలు, మాతృభాష పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాలకు ఎంపికైనట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర

...వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మెగా రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర -భీమవరం:** రక్త దానం ఒక నిండు ప్రాణాన్ని రక్షిస్తుందని యువత రక్త దానంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని డీఎన్నార్ విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగ రాజు అన్నారు. ఆనంద బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో బుధవారం ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.



ఈ సందర్భంగా పాండురంగరాజు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. తొలుత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వీరయ్యలను ఆనంద బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కంతేటి వెంకట్రాజు, పేరిచేర్ల లక్ష్మణవర్మ, బ్లడ్ బ్యాంకు ఎ. జ్ఞానకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ ధనంజయ, పి.అమూల్యరావు, మహేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

## భవిష్యత్‌ను సాకారం చేసుకోవాలి

**విశాలాంధ్ర -భీమవరం:** విద్యార్థులు సానుకూల దృక్పథంతో భవిష్యత్తును సాకారం చేసుకోవాలని సెట్వెల్ సిఇఒ మహమ్మద్ హెచ్ మెహరాజ్, ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు ఎ.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి అనే అంశంపై గురువారం ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమలోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలని, తమలోని శక్తి సామర్థ్యాలను మదింపు చేసుకుంటూ భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకోవాలన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిథులను కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ ప్రతినిధులు పి.వి.ఎస్. సత్యనారాయణ, జాన్ కెన్నెడీ, అధ్యాపకులు డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ ఎస్.డి.వి. సత్యనారాయణ, డి.వి.వి.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# గురుకుల కళాశాలలో శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్

మధురానగర్(విజయవాడసెంట్రల్): సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరి నీరజ ఆధ్వర్యాన యుగకవి శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్ నిర్వహించారు. కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని 'శ్రీశ్రీ కవిత్వం - నేటి ప్రాసంగికత' అనే అంశంపై ప్రధాన ఉపన్యాసం చేశారు. 'తన పేరు కొంచెమైనా తన ఊరు మాత్రం ప్రపంచం' అని ప్రసిద్ధి పొందిన శ్రీశ్రీ '1930 దాకా కవిత్వం నన్ను నడిపించింది, తర్వాత కవిత్వాన్ని నేను నడిపించాను' అంటూ ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించిన మహాకవి అని వివరించారు. శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానం', 'జయభేరి' అనే ప్రసిద్ధ కవితల ద్వారా శ్రీశ్రీ ఆశించిన సమసమాజాన్ని, అందుకోసం కర్తవ్యబోధనను ఆలోచనాత్మకంగా విశ్లేషించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ.. సగటు మనిషి సమస్యలను ప్రతిభావంతంగా, ఆలోచనాత్మకంగా చిత్రించి తెలుగు కవిత్వాన్ని భూమార్గం పట్టించిన శ్రీశ్రీ యుగకవి అని కొనియాడారు. విద్యార్థులందరూ శ్రీశ్రీ కవిత్వంపై అధ్యయనం చేయాలని కోరారు. నరసరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ శ్రీశ్రీ ప్రసిద్ధ కవితలను ఆలపించారు. కంచికచర్ల కళాశాల విద్యార్థులు నవ్య, సునన్న, మాధురి, భీమవరం కళాశాల విద్యార్థులు మంజు, సౌమ్య తాము ఇష్టపడే శ్రీశ్రీ కవితలను ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, అధ్యాపకులు అరుణ, ధనలక్ష్మి, సుధారాణి, ప్రసాదరావు, కంచికచర్ల - భీమవరం కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్‌లో మాట్లాడుతున్న వక్తలు

27/03/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 9
Source : https://epaper.sakshi.com/

# ఆర్ఆర్ డిఎస్ కళాశాలకు సహకారం అందిస్తా.. ఉద్ధరాజు

భీమవరం, ఏప్రిల్ 03(ఎర్లీ పోస్ట్): ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవసర్థం మౌలిక సౌకర్యాలు కంప్యూటర్లు కావాలని ఉద్ధరాజు అనందరాజు ఫౌండేషన్ అధ్యక్షులు ఉద్ధరాజు కాశీ విశ్వనాథరాజు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి విశ్వనాథరాజు, వారి కుమారులు జోగి ఆనంద్ వర్మ లు విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని కళాశాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. ఉద్ధరాజు అనందరాజు ఫౌండేషన్ ఈ విధంగా విద్యా ప్రోత్సాహం అందివ్వడం అభినందనీయమని కళాశాలలో జరిగిన



సమావేశంలో కళాశాల స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ హర్షం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి ప్రసూన మాట్లాడుతూ కళాశాలకు కావాల్సిన సౌకర్యాలపై రంగసాయిని సంప్రదించామని, రెండు లక్షలు దాతల ద్వారా ఇప్పించారని, ఇప్పుడు కంప్యూటర్లు దాతల ద్వారా ఏర్పాటు చేస్తున్నారని, ఆ రూమ్ లకు ఉద్ధరాజు అనందరాజు ఫౌండేషన్ పేరు పెడతమని అన్నారు. కార్యక్రమంలో పిడి ఎస్ ధనుంజయ, లైబ్రేరియన్ నరసింహ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ డిఎస్ కళాశాలకు 5 కంప్యూటర్లు అందజేత



భీమవరం, ఏప్రిల్ 15(ఎక్స్ ప్రెస్): ఆధునిక యుగంలో విద్యార్థులు కంప్యూటర్ విద్యకే మక్కువ చూపుతున్నారని, తద్వారా దేశవిదేశాలలో ఉపాధి పొంది విద్యార్థులు ఒక లక్ష్యాన్ని సాధిస్తూవస్తున్నారని, భీమవరంలో గాంధీయువాది చింతలపాటి మూర్తిరాజు స్థాపించిన ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేద బడుగు విద్యార్థులు చదువుతున్నారని ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆర్ఆర్ డిఎస్ కళాశాలకు సహకారంతో ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ సహకారంతో 5 కంప్యూటర్లను అందించారు. విశ్వనాథ రాజు మాట్లాడుతూ కళాశాలకు కంప్యూటర్ల అవసరమని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మా ఫౌండేషన్ కు తెలిపారని వెంటనే మా ఫౌండేషన్ స్పందించి కంప్యూటర్లు అందించామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వికే ఎల్ ప్రసూన మాట్లాడుతూ ఉద్దరాజు ఫౌండేషన్ కళాశాల విద్యార్థుల అవసరం గురించి 5 కంప్యూటర్లు బహుమతిగా అందించారని తెలిపారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ స్వర్గీయ ఉద్దరాజు ఆనందరాజు 44 వ వర్ధంతి సందర్భంగా ఈ కంప్యూటర్ల విషయం తెలిపానని 5 కంప్యూటర్లు ఉచితంగా అందించారని తెలిపారు. మరో 3 కంప్యూటర్లు ఇవ్వడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ముందుగా ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు కంప్యూటర్ గదిని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్ సిబ్బంది విశ్వనాథరాజును సత్కరించారు. కార్యక్రమంలో కేజీఆర్ఎల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ దాయన చంద్రాజీ, లక్ష్మి కాంతం, అరవింద స్వామి, కే ధనుంజయ్, సత్యనారయణ, డి రాజ శేఖర్, నరసింహా మూర్తి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

**విశాలాంధ్ర**

అందజేశారని ఎంపిడివో తెలిపారు.

## ఆర్.ఆర్.డి.ఎస్‌కు కంప్యూటర్ల వితరణ



**విశాలాంధ్ర -భీమవరం:** ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలని ఉద్దరాజు ఆనంద రాజు ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌కు ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఐదు కంప్యూటర్లను సోమవారం బహుకరించింది. ఈ సందర్భంగా విశ్వనాథరాజు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం శ్రమించాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలకు కంప్యూటర్ల అవసరమని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తమ దృష్టికి తీసుకువచ్చారని కళాశాల అభివృద్ధికి తమ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ సిబ్బంది విశ్వనాథరాజును సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కేజీఆర్ఎల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ దాయన చంద్రాజీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లక్ష్మి కాంతం, డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ డి.రాజశేఖర్, కె.ధనుంజయ్, సత్యనారయణ, నరసింహా మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

**సాక్షి**

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటరు చైతన్య కార్యక్రమంలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భీమవరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన అన్నారు. కళాశాలలో ఓటరు చైతన్య కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతరం జాతి అభ్యున్నతి మార్గంలో ముందుండి ప్రయాణించాలని ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, స్లోగన్స్ రచన వంటి వాటిపై పోటీలు నిర్వహించి విజేతలైన కె పూజిత, డి వెంకటలక్ష్మి, ఎస్‌కే ఉమర్‌ఆలీషా, కె కార్తీక్‌లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామమూర్తి శ్రీనివాసరావు, ధనుంజయ, పి రాజశేఖర్, సిహెచ్ సత్యనారాయణ, పి అమూల్యరావు, ఎల్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

తాజా ప్రయోజనాలు తెలుసా? శంషాబాద్‌లో

# భీమవరం

• భీమవరం • ఉండి

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన తెలిపారు. డిగ్రీ కోర్సుతో పాటు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

---

సాక్షి స్థానికం

క్లుప్తంగా

## డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



వీకేజే ప్రసూన

భీమవరం: డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ఆర్ఆర్‌డీఎస్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన చెప్పారు. బీఏలో(హెచ్ఈపీఏ) గ్రూప్‌లో ఎకనామిక్స్, హిస్టరీ సబ్జెక్టులు బి.కాం.లో కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్ట్స్‌గా ఉన్నాయని తెలిపారు. బీఎస్సీ, బి.కాం ., నాలుగేళ్ల కోర్సులో అందుబాటులో ఉన్నట్లు ప్రసూన వివరించారు. తమ కళాశాలలో గ్రూప్ పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాలతో ఉచితంగా విద్యాబోధన చేస్తున్నందున్న విద్యార్థులు ద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

విశాలాంధ్ర

OFF ...నాగేశ్వరరావు, అలుగుదశం భాస్కరరావు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గుసుప్తాడ ప్రసాద్ ఆదివారు వాల్గొన్నార ON

# ఘనంగా విశ్వకవి జయంతి



**విశాలాంధ్ర - భీమవరం :** జనగణమన గీతంతో దేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి స్వాతంత్రోద్యమానికి ప్రేరణగా నిలిచిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ దేశ చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని డీఎన్నార్ విద్యా సంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ గాదిరాజు బాబు అన్నారు. విశ్వకవి జయంతి వేడుకలను మంగళవారం డీఎన్నార్ కళాశాల గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకవి రచించనలు అజరామరమని తన గీతాంజలి ద్వారా ఆయన దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించారని కొనియాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.శాంతకుమారి అధ్యక్షతలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.వెంకట్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెల్లబోయిన రంగారావు, ఎన్.సి.సి.ఆఫీసర్ డాక్టర్ ఎ.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో:** ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కళాశాలలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన మాట్లాడుతూ జాతిని ఏకంచేసిన ఘనత రవీంద్రునిదని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, అధ్యాపకులు అమూల్యరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర -భీమవరం:** బిఎస్సీ ఆనర్స్ (ఎంపిసిఎస్), బికాం ఆనర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్) గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్.ఆర్. డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఎంసిఏ లో 55 శాతం మార్కులు సాధించాలని ఎపిసెట్, నెట్, స్లెట్ లలో ఒకదానిలో అర్హత పొంది ఉండాలని ఆమె తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 19వ తేదీ లోపు అందచేయాలని మరిన్ని వివరాలకు 8247004275 నెంబర్ లో సంప్రదించాలని ఆమె కోరారు.

# JAN-2023

## నైపుణ్యంతో ఉపాధి అవకాశాలు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. యువత నైపుణ్యాలు పెంపొందించుకొంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి జి. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకర నిర్ణయాలని వెనక్కి తీసుకోవాలని కోరారు

## సోమవారం ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో రచయిత కూనపరాజు కుమార్ తో ముఖా ముఖ

భీమవరంజనవరి 21(ఎర్లిపోస్ట్) : సమకాలీన జీవిత చిత్రణను ఉద్వేగంత
చెబుతూ, గుండె లోపలి పొరల్లో ఇంకిపోయిన కన్నీళ్లలా కూనపరాజు కుమార్ కథల
సాగుతాయని ఆర్. ఆర్. డి. ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.కె.జి ప్రసూన
అన్నారు. సోమవారం తమ కళాశాలలో ప్రసిద్ధ రచయిత కూనపరాజు కుమార్ తో
ముఖా ముఖి నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. వి.కె.జి ప్రసూన తెలిపారు. మూడు
కథా సంపుటాలు, రెండు జీవిత చరిత్రలు రాసిన కూనపరాజు కుమార్ కథా రచనలోని
మెళుకువలు, తన కథా రచన నేపథ్యం విద్యార్థులు ,ఔత్సాహికులైన వర్ధమాన
రచయితలతో పంచుకుంటారని తెలుగు శాఖాధిపతి డా. కె. శ్రీనివాసరావు తెలిపారు
కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు సృజనాత్మక శక్తులను విద్యార్థులకు అందించే
ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సైతం భాగస్వాములుగా వినియోగించుకోవచ్చని
వైస్ ప్రిన్సిపల్ ఎస్. లక్ష్మి కాంతం, డా. పి. అరవింద్ స్వామి తెలియజేసారు.

# అంధులపాలిట దైవం లూయిస్ బ్రెయిలీ







[illegible]

**భవిత సెంటర్‌లో బ్రెయిలీ జయంతి**

[illegible]

**దివ్యాంగులకు పరికరాల పంపిణీ**

[illegible]

**ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి**

[illegible]

**FEB-2023**

సాక్షి

## గ్రూప్‌-1 పరీక్షలకు ఉచిత శిక్షణ

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్‌–1,2,4, పోలీసు కానిస్టేబుల్, ఎస్సై పోటీ పరీక్షల శిక్షణ కోసం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన శుక్రవారం విలేకరులకు చెప్పారు. ఈ నెల 6 నుంచి కోచింగ్ క్లాసులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న అభ్యర్థులు కోచింగ్ సెంటర్ కో–కన్వీనర్ పి అమూల్యరావు, సెల్ నెంబర్ 84648 72037కు ఫోన్ చేయాలని సూచించారు.

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**విశాలాంధ్ర -భీమవరం:** ఏపిపిఎస్సీ, ఎస్ఐ, కానిస్టేబుల్ ఇతర పోటీ పరీక్షలకు తమ కళాశాలలో ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ 6వ తేదీ నుండి కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నామని మరిన్ని వివరాలకు సెంటర్ కో-కన్వీనర్ పి.అమూల్యరావును గాని, 8464872037 ఫోన్ నెంబర్ లో గాని సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన బోధన అందుతుందని, కోర్సు పూర్తయ్యేలోపు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని భీమవరంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన అన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరికలపై ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు.

## విద్యార్థులను నాణ్యమైన విద్యను అందిస్తున్నాం



భీమవరం,ఫిబ్రవరి 15 (ప్రజాశక్తి): [illegible] విద్యార్థులకు [illegible] నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా వి.కె.జె ప్రసూన అన్నారు. [illegible]

## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** [illegible]

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

## విద్యార్థులను నాణ్యమైన విద్యను అందిస్తున్నాం



భీమవరం, ఫిబ్రవరి 15 (ప్రజాశక్తి): [illegible]

# శాస్త్రీయంగా ఆలోచించమంటే అసహనం ఎందుకు!

మోడీ భజన శ్రేయస్కరం కాదు

బీబీహెచ్ పుస్తకాల ఆవిష్కరణలో వక్తలు



### అల్లరిమూకల అసహనం

# మాతృభాషతో వికాసం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జీవన వికాసానికి, ఆలోచన శక్తి పెంపొందించేందుకు మాతృభాష దోహదం చేస్తుందని పద్యకవి తియాదుల అప్పన్న అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణకు యువత నడుంకట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయనను కళాశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

★ డీఎన్నార్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు, పరిపాలనాధికారి పి.రామకృష్ణంరాజు తదితరులు పాల్గొని మాతృభాష ప్రాముఖ్యాన్ని వివరించారు.

★ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్తూపం మాతృభాషా దినోత్సవం, రెడ్‌బుక్‌డేలను ఘనంగా నిర్వహించారు.



సన్మాన గ్రహీత అప్పన్నతో అధ్యాపకులు

**ఆకివీడు, న్యూస్‌టుడే:** మాతృ భాషా దినోత్సవాన్ని దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు.

సాక్షి

## మాతృభాష పరిరక్షణకు యువత నడుంకట్టాలి

సాక్షి, భీమవరం : మాతృభాషలో నైపుణ్యం, సామర్థ్యం మనిషి జీవన వికాసానికి, ఆలోచనశక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని పద్యకవి తియ్యాదుల అప్పన్న అన్నారు. స్థానిక ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాతృభాష పరిరక్షణకు యువత నడుం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ మాతృభాషా సాహిత్య పఠనం ద్వారా మానవ విలువలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం



పద్యకవి అప్పన్నను సత్కరిస్తున్న దృశ్యం

అప్పన్నను ఘనంగా సత్కరించారు. కళాశాల అధ్యాపకులు పి.అరవిందస్వామి, కాకుమాని శ్రీనివాసరావు, పి.అమూల్యారావు, విజయ్‌కుమార్, మల్లేశ్వరి, శివ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

## మాతృ భాషలో నైపుణ్యం సాధించాలి

విశాలాంధ్ర –భీమవరం: మాతృ భాషలో నైపుణ్యం, ప్రావీణ్యం వ్యక్తి వికాసానికి మనుగడకు దోహదం చేస్తాయని ప్రముఖ పద్య కవి తియ్యాదుల అప్పన్న అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాతృ భాషలో సాహిత్యం అధ్యయనం చేయడం ద్వారా



మానసికంగాను, సాహిత్యం పరంగాను ప్రతిభ కనపరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ మాతృ భాషలో పట్టు సాధించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన సమకాలీనాంశలపై పద్య కవిత్వం వినిపించి పద్య గేయాలు ఆలపించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, జి.ఉమామహేశ్వరి, సత్యనారాయణ, పి.అమూల్యరావు తదితరులు పాల్గొన్నారు.

**MARCH-2023**

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. ఇటీవల భీమవరంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో బీఏ ప్రథమ సంవత్సర విద్యార్థి డి. ఎలీషా, బీకాం మొదటి ఏడాది విద్యార్థి ఎం. మనోహర్‌లు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానాచార్యుడు పి. అరవిందస్వామి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.

విశాలాంధ్ర



## ఆర్.ఆర్.డి.ఎస్. ప్రతిభ

**విశాలాంధ్ర -భీమవరం:** విద్యార్థులు అన్ని రంగాల్లో పట్టు సాధించి కెరీర్‌లో ముందుకెళ్లాలని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అరవిందస్వామి అన్నారు. ఇటీవల పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోను, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన తమ విద్యార్థులు డి. ఎలీషా, ఎం. మనోహరర్ ఫెన్సింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరచడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తమ అధ్యాపకులు తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, పి.డి. ఎం. శివనాగరాజు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ పోటీలకు ఆర్ఆర్డీఎస్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు భీమవరం ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరవిందస్వామి చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల భీమవరంలో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ జట్టు కోసం ఎంపిక పోటీలు నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు ఎలీషా, మనోహర్ ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అరవిందస్వామి, కళాశాల పీడీ ఎం.శివనాగరాజు, అధ్యాపకుడు కాకుమాని శ్రీనివాసరావు అభి



# సాధన చేసి.. సత్తాచాటి

ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విజయమే లక్ష్యం..

స్వర్ణం సాధిస్తా..



సాక్షి

# నులిపురుగుల ప్రభావంతోనే రక్తహీనత

సాక్షి, భీమవరం: నులిపురుగుల ప్రభావంతో రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఏర్పడతాయని ప్రభుత్వ వైద్యాధికారిణి డి.కృష్ణదుర్గ అన్నారు. భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్యవంతమైన జాతి.. మెరుగైన సమాజానికి దారి తీస్తుందని, యువత ఆరోగ్యంగా ఉన్నపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ ప్రధానంగా ఆడపిల్లలు పౌష్టికాహారం లోపం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని, అందువల్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**APRIL-2023**

విశాలాంధ్ర

OFF ంవలసలు, ఈ సమావేశంల వాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్‌తో సమాజానికి బహుముఖ సేవలు

**విశాలాంధ్ర -భీమవరం:** ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజానికి బహుముఖ సేవలందిస్తున్నారని నన్నయ్య యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నిట్టల కిరణ్ చంద్ర అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ చంద్ర మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా



విద్యార్థుల్లోని మూర్తిమత్వ లక్షణాలు, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. మరో అతిథి సుందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి.సుందర్రావు మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం పలు సేవా కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించడానికి కళాశాలతో ఒప్పందం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథుల చేతుల మీదుగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ విభాగం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.అరవిందస్వామి, డాక్టర్ ఎ.రాజశేఖర్, ఉమా మహేశ్వరి, పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

సాక్షి

## యువత మానవ సంబంధాలను అధ్యయనం చేయాలి

**సాక్షి, భీమవరం:** మానవ సంబంధాలను అధ్యయనం చేసినప్పుడే యువతకు నిజమైన విజ్ఞానం లభిస్తుందని ఆదికవినన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్ కిరణ్‌చంద్ర అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ రెస్టోరేషన్ సభలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సమాజంలోని అట్టడుగువర్గాల కష్టసుఖాలను అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ కాకుమాని శ్రీనివాసరావు, సుందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జి సుందరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, ఆర్ అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 18న భీమవరంలో దివ్యాంగులకు మినీ జాబ్ డ్రైవ్

భీమవరం అర్బన్, ఏప్రిల్ 13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ఎంప్లాయిమెంట్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు మినీ జాబ్ డ్రైవ్ నిర్వహిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎ.కృష్ణారెడ్డి తెలిపారు. భీమవరం రాయలం రోడ్‌లో ఉన్న ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18న టెక్నో ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ కంపెనీలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, రిలయన్స్ స్మార్ట్ బజార్, జియోనెట్వర్క్, ఫ్లిప్కార్ట్ సంస్థలలో సేల్స్‌కు సంబంధిత ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. విద్యా అర్హతలు.. టెన్త్, ఇంటర్, డిగ్రీ కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 86885 94244 నంబరులో సంప్రదించాలన్నారు.

# భీమవరం

• భీమవరం • ఉండి

## దివ్యాంగులకు నేడు ఉద్యోగ మేళా

## దివ్యాంగులకు మినీ జాబ్ మేళా

**విశాలాంధ్ర-భీమవరం:** తమ కళాశాలలో దివ్యాంగులకు మంగళవారం మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8688594244 నెంబర్లు సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

## దివ్యాంగుల జాబ్‌మేళాలో 25 మంది ఎంపిక



జాబ్‌మేళాను పర్యవేక్షించిన అధికారులు

సాక్షి, భీమవరం : స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఉద్యోగ మేళాలో 25 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన చెప్పారు. నేత్రవైద్యుడు డాక్టర్ యూవీ రమణరాజు సహకారంతో నిర్వహించిన ఉద్యోగమేళాకు 98 మంది దివ్యాంగులు హాజరుకాగా వివిధ సంస్థల్లో సుమారు రూ. 15 వేలు వేతనానికి 25 మంది ఎంపికయ్యారని ప్రసూన చెప్పారు. ఎంపికైన వారితోపాటు మరో 49 మందికి ఎన్‌జీవో యూత్‌ఫర్ జాబ్స్ శిక్షణ ఇస్తుందని సంస్థ సీనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎస్‌కే సుల్తాన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో ఎ.కృష్ణారెడ్డి, డీఈవో సి.మధుభూషణరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొలువులకు 25 మంది ఎంపిక

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం ఆర్ ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన దివ్యాంగుల ఉద్యోగ మేళాలో 25 మంది వివిధ సంస్థల్లో కొలువులకు ఎంపికయ్యారు. 98 మంది హాజరైనట్లు పర్యవేక్షకులు చెప్పారు. డీఎస్‌డీవో ఎ.కృష్ణారెడ్డి, సి.మధుభూషణ్‌రావు, యూవీ రమణరాజు, ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

**సాక్షి**

## అనువాదం ద్వారా ఉపాధి అవకాశాలు

సాక్షి, భీమవరం: ప్రపంచంలోని వివిధ భాషా ప్రాంతాల ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, విజ్ఞాన విశేషాలు వంటివి వ్యాప్తిచేసే ఏకం చేసిన ప్రక్రియ అనువాదమని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ బూదాటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశా తెలుగు, ఆంగ్ల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి అంతర్జాల సదస్సులో ఆయన పాల్గొని అనువాద సమస్యలు అనేక అంశంపై మాట్లాడారు. నాగార్జున యూనివర్సిటీ ఇంగ్లీషు ప్రొఫెసర్ ఎం సురేష్‌కుమార్ మాట్లాడుతూ అనువాదం ఒక వృత్తిగా పరిణామం చెందిందని అనువాదానికి సంబంధించి డిప్లొమా, ఎంఏ కోర్సులను చదవడం ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను పొందవచ్చునన్నారు. సదస్సులో జోన్ టు ఆర్‌జేడీ పీపీ కృష్ణాజీ, కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, పి అరవిందస్వామి, కాకుమాని శ్రీనివాసరావు, పి రాజశేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

OFF ON HD

## అనువాదం శక్తివంత వాహకం

### బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డాక్టర్ బూదాటి వెంకటేశ్వర్లు



విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచంలోని వివిధ భాషలు, సంస్కృతి సంప్రదాయాలు, విజ్ఞానం, సాహిత్యం, చరిత్రను తెలుసుకునే శక్తివంతమైన వాహకం అనువాదమని అనువాదం అనేది ఆవిర్భవించకపోతే మానవ మనుగడే లేదని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డాక్టర్ బూదాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల తెలుగు, ఇంగ్లీష్ విభాగాల అధ్వర్యంలో ఐక్యుఎసి సౌజన్యంతో "అనువాదం -సమస్యలు" అనే అంశంపై బుధవారం జాతీయ స్థాయి వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన కీలకోపన్యాసంలో డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనువాదం అనే సాధనంతో ప్రపంచాన్ని అరచేతిలోకి తెచ్చుకున్నామని అనువాదం లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. నాగార్జున యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ అనువాదం ఒక కళని విద్యార్థులకు అనువాదంలో శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యతను అధ్యాపకులు తీసుకోవాలన్నారు. అనువాదంలో సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి., కోర్సులున్నాయని వీటిపై విస్తృతంగా ప్రచారం గావించాలన్నారు. అనువాదంలో మెరుగయిన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులకు చేరువచేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, డాక్టర్ వి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో అనువాద సమస్యలు అనే అంశంపై సదస్సు

భీమవరం,ఏప్రియల్ 27 (ఎర్లిపోస్ట్) :ప్రపంచంలోని వివిధ భాషా ప్రాంతాల ప్రజల సంస్కృతి సంప్రదాయాలను, విజ్ఞాన విశేషాలను, కళలు, సాహిత్యాన్ని అన్ని ప్రాంతాలకు వ్యాప్తి చేసిన ఏకం చేసే ప్రక్రియ అనువాదం అని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం - తెలుగు ప్రొఫెసర్ ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు, ఆంగ్ల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 1క్యూఎసి సహకారంలో నిర్వహించిన జాతీయ అంతరాల సదస్సులో ఆయన పాల్గొని " అనువాద సమస్యలు" అనే అంశంపై కీలకోపన్యాసం చేసారు. నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ అనువాదం ఒక వృత్తిగా పరిణామం చెందిందనీ అనువాదానికి చెందిన డిప్లొమా, ఎం కోర్సులను చదవటం ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను పొంద వచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఆర్.జె.డి డా. పివి. కృష్ణాజీ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీకాంతం, డా.జి. అరవింద స్వామి, డా. కాకుమాని శ్రీనివాసరావు, డా పి రాజశేఖర్, డా. వి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## MAY-2023

6:16

సాక్షి

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ల్యాబ్ ప్రారంభం

సాక్షి, భీమవరం : స్థానిక ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర ప్రయోగ శాలను సోమవారం వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర ప్రయోగ శాల ఏర్పాటుకు దాతలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని అన్నారు. పూర్వవిద్యార్థుల సహకారంతో ప్రయోగశాలకు ముఖ్యమైన పరికరాలు ఏర్పాటుచేశామని, మరింత మంది దాతల సహకారం అవసరమన్నారు. ఇందుకూరి ప్రసాదరాజు, ఎం.వంశీకృష్ణంరాజు, కిరణ్‌కుమార్, ఎస్.సుధాకరరావు, ఎస్ లక్ష్మీకాంతం, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

### ప్రయోగశాల ప్రారంభం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర ప్రయోగశాలను సోమవారం ప్రారంభించారు. 2004-07 బ్యాచ్ పూర్వవిద్యార్థి ఎం.వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ తమ మిత్రబృందం సౌజన్యంతో ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేశామన్నారు. పిన్సిపల్ వీకేజే ప్రసూన, వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, ఇందుకూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో క్రీడల్లో శిక్షణ

సాక్షి, భీమవరం : పట్టణంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెలాఖరు వరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆర్చరీ, ఫెన్సింగ్, తైక్వాండ్ క్రీడల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, పీడీ ఎం.శివనాగరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివరాలకు 72075 27443 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

**విశాలాంధ్ర**

..., ఎంపీటీసి సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేటి నుంచి డిగ్రీ అడ్మిషన్లు

**విశాలాంధ్ర -భీమవరం:** తమ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన తెలిపారు. మంగళవారం ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ బి.ఏ.,(హెచ్.ఇ.పి.ఎ), బి.కాం.,లో (జనరల్, కంప్యూటర్), బి.ఎస్.సి.,లో (ఎం.పి.సి.ఎస్)(బైపిసి) కాంబినేషన్లో కోర్సులు ఉన్నాయన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తమ విద్యార్థినులను ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చి దిద్దుతున్నారు న్నారు. ఇప్పటికే తాము అధ్యాపకులు ఇంటింటా అడ్మిషన్ల కొరకు ప్రచారం చేపట్టారని మరిన్ని వివరాలకు 9866450977, 9100371353 నెంబర్లలో సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తునట్టు కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల సిబ్బంది పట్టణం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారన్నారు. తమ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులున్నాయని అనుభవం కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేస్తున్నామని ఇంటర్మీడియట్ పాసయిన విద్యార్థులు ఈనెల 10 నుంచి కళాశాల కార్యాలయంలో అడ్మిషన్ల కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రసూన తెలిపారు. వివరాల కోసం 08816 22345, సెల్ నెంబర్ 98664 45077కు సంప్రదించాలని ఆమె కోరారు.

**సాక్షి**

## సుందర్ ఫౌండేషన్ కార్యాచరణ సదస్సు

సాక్షి, భీమవరం: సుందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షుడు జిజే సుందర్‌రావు అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం ఫౌండేషన్ కార్యచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు, అవగాహన సదస్సులు నిర్వహించడమే కాక అనాథలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, లయన్స్‌క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొమ్ముల మురళీకృష్ణ, కోన జోసెఫ్, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర**

## సుందర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అమూల్యమైనవి

విశాలాంధ్ర -భీమవరం: సామాజిక సేవా కార్యక్రమాల్లో సుందర్ ఫౌండేషన్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు అమూల్యమైనవని లయన్స్ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొమ్మల మురళీకృష్ణ అన్నారు. సుందర్ ఫౌండేషన్, ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల సంయుక్తంగా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై శుక్రవారం కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుందర్ ఫౌండేషన్ తన ప్రస్థానంలో ఎందరికో ఆసరాగా నిలిచిందన్నారు.

సాక్షి

# నిరంతర సాహితీ యాత్రికుడు డాక్టర్ ఆదినారాయణ

విజయవాడ కల్చరల్: నిరంతర సాహితీ యాత్రికుడు డాక్టర్ ఆదినారాయణ అని సాహితీ విమర్శకుడు డాక్టర్ కాకుమాను శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ ఆదినారాయణ రచించిన సైబీరియా బాటసారి యాత్ర గ్రంథావిష్కరణ సభ బుధవారం గవర్నర్‌పేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ కార్యాలయంలో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యావేత్తగా భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ సాహితీరంగంలోనూ ప్రతిభ చాటుకున్నట్లు తెలిపారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన సాహితీవేత్త సూర్యకుమారి మాట్లాడుతూ ఆదినాయణ ప్రకృతి ప్రేమికుడని, గతంలో అనేక యాత్రలు చేసి గ్రంథాలను రచించినట్లు తెలిపారు. సైబీరియా బాటసారి



సైబీరియా బాటసారి గ్రంథావిష్కరణ సభలో రచయిత ఆదినారాయణ, సూర్యకుమారి

గ్రంథంలో అక్కడి సామాజిక, సాంస్కృతిక విషయాలు వివరించినట్లు తెలిపారు. సభలో వైద్యులు గుత్తా శివాజీ, న్యాయవాది చిరంజీవి, సాహిత్య సంస్థల ప్రతినిధులు ఎ.కృష్ణ, ఓరా ప్రసాద్, హైమవతి ఆదినారాయణ సాహితీ విశేషాలను వివరించారు.

# 'సైబీరియా బాటసారి' పుస్తకావిష్కరణ

గవర్నర్‌పేట: ఆంధ్రా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ ఎం.ఆదినారాయణ రాసిన 'సైబీరియా బాటసారి' అనే పుస్తకాన్ని బుధవారం సాయంత్రం విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో ఆవిష్కరించారు. విశాఖపట్నంకు చెందిన సూర్యకుమారి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆదినారాయణ అనేక యాత్రలు చేసి జీవితాన్ని సుసంపన్నం చేసుకున్నారని తెలిపారు. వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. రష్యా దేశాన్ని సందర్శించి, తన అనుభవాలను 'సైబీరియా బాటసారి' పేరుతో రాశారని తెలిపారు. అనేక విశేషాలను ఈ పుస్తకంలో రాశారని చెప్పారు. విరసం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, సాహితీ స్రవంతి ప్రతినిధి వరప్రసాద్‌లు.. పుస్తకంపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. ప్రముఖ సాహితీ విమర్శకులు కాకుమాను శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ గుత్తా శివాజీ, న్యాయవాది చిరంజీవులు, మందరపు హైమావతి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సూర్యకుమారి, కాకుమాను శ్రీనివాసరావు, గుత్తా శివాజీ, చిరంజీవులు

## JUNE-2023

భీమవరం

• భీమవరం • ఉండి

7

# ఉపాధి కల్పించేలా బోధన

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** విద్య పూర్తయ్యే సరికి యువత ఉపాధి అవకాశాలు పొందేలా ప్రభుత్వ కళాశాలల్లో బోధన ఉంటుందని కళాశాల విద్య ఆర్జేడీ సీహెచ్ కృష్ణ పేర్కొన్నారు. భీమవరంలో ఎస్‌ఆర్ డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన శనివారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా భీమవరం శాఖ మేనేజర్ జి.శ్రీనివాసరావు, సంయుక్త మేనేజర్ కేవీ నాగరాజు ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన ఫ్యాన్లను కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీని అధ్యాపకులు సత్కరించారు.



ఆర్జేడీని సత్కరించిన అధ్యాపకులు

సాక్షి

## ఫ్యాన్ల బహూకరణ



ఆర్‌జేడీ కృష్ణను సత్కరించిన దృశ్యం

సాక్షి, భీమవరం: స్వచ్ఛంద సంస్థలు, దాతలు మానవీయ కోణంతో సహకరించాలని రాజమహేంద్రవరం ఆర్‌జేడీ సీహెచ్ కృష్ణ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాలలో విద్యా సంబంధమైన కార్యకలాపాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భీమవరం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ చీఫ్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, జాయింట్ మేనేజర్ కేవీ నాగరాజు రూ.10 వేలు విలువైన సీలింగ్ ఫ్యాన్లను కళాశాల ప్రిన్సిపాల్ వీకే ప్రసూనకు అందజేశారు. అనంతరం ఆర్‌జేడీ కృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, పి.అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

విశాలాంధ్ర

OFF పాఠశాల ఇంఛార్జ్ హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ON HD

## సమాజాభివృద్ధిలో భాగం పంచుకోవాలి

**విశాలాంధ్ర-భీమవరం:** దాతృత్వంతో వ్యక్తులు, వ్యవస్థలను, సంస్థలు ముందుకు వచ్చి సమాజాభివృద్ధిలో భాగం పంచుకోవడం అభినందనీయమని ఉన్నత విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్.కృష్ణ అన్నారు. శనివారం ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన దాతృత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు దాతృత్వంతో ముందుకెళ్లాలని దీనిపై ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంకు ఆఫ్ ఇండియా కళాశాలకు అందచేసిన సీలింగ్ ఫ్యాన్ లను ఆయన ప్రిన్సిపాల్ కు అందచేశారు. అనంతరం ముఖ్య అతిథిని, బ్యాంకు ఆఫ్ ఇండియా భీమవరం చీఫ్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, జాయింట్ కె.వి.నాగరాజులను కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**శనివారం 22 జులై 2023**

# న్యాయ విజ్ఞాన సదస్సు

**దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే:** దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాది పి. అమూల్యరావు పాల్గొని విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ కె. సుజాత పాల్గొన్నారు.

# AUGUST-2023

## సాక్షి

# ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



భీమవరం జీవీరాజు పార్క్ వద్ద నిర్వహిస్తున్న తెలుగుభాషా దినోత్సవం



ఆకివీడు జెడ్పీ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన

సాక్షి, భీమవరం: తెలుగు భాషా దినోత్సవాన్ని భీమవరం పట్టణంలో స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ముగింపు సందర్భంగా బీవీ రాజు పార్క్‌లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఝాన్సీలక్ష్మీబాయ్ మునిసిపల్ స్కూల్ విద్యార్థులు కవుల వేషధారణలతో నిర్వహించిన కవితా గోష్ఠి ఆకట్టుకుంది. తెలుగు పండితుడు కలిగొట్ల గోపాలశర్మ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం ప్రపంచ స్థాయికి వెళ్లిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, చుక్కన శ్రీ, జవ్వాది దాశరథి శ్రీనివాస్, సీహెచ్ జగన్మోహన్‌రావు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, గంధం శ్రీదేవి, మెంటే పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో భారతీయ విద్యాభవన్స్ స్కూల్, పొట్టి శ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్, డీఎన్నార్ కళాశాల, ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**అమ్మ కంటే మధురమైన భాష తెలుగు**

**భీమవరం అర్బన్:** అమ్మ కంటే తెలుగు భాష మధురమైనదని పేరెంట్స్ కమిటీ చైర్మన్ గూడపాటి మిల్లన్ అన్నారు. భీమవరం మండలం అనాకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. తెలుగులో వ్యాసరూప పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తెలుగు భాష ఉపాధ్యాయుడు ఎస్ ప్రేమరాజు, డి.కనకరత్నం, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.నర్మదలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆకివీడులో...**

**ఆకివీడు:** తెలుగు భాషపై పిడుగులాంటి ఉద్యమం చేసి తెలుగు ప్రజల వాడుక భాషకు ప్రాధాన్యత తెచ్చిన గొప్ప వ్యక్తిత గిడుగు రామమూర్తి పంతులు అని ప్రధానోపాధ్యాయులు టి.పోతురాజు కొనియాడారు. గిడుగు జయంతి సందర్భంగా స్థానిక పీఎల్ ఎస్ జెడ్పీ స్కూల్లో భాషావారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు, పామరులకు అర్థమయ్యే విధంగా భాష ఉన్నప్పుడే భాష మనుగడ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలుగుతో పాటు ఆంగ్ల విద్య నేర్చుకుంటూ ఉన్నత స్థితికి వెళ్లాలని పోతరాజు పిలుపునిచ్చారు. తొలుత పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, దేశ నాయకులు ఏకపాత్రాభినయాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. గత వారం రోజులుగా విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనలకు బహుమతుల్ని అందజేశారు.


**PASSPORT LOST**

I, ANKABATTULA MARUTHI RAO, S/o RAM BABU, Resident of H. No. 1-153, Gudavarthi Street, Near Airtel Tower, Chinna Amiram, Bhimavaram, Bhimavaram Mandal, W.G Dist A.P. Hereby informs to all General Public that I Lost my


## విశాలాంధ్ర

OFF ON HD

# పలు విద్యా సంస్థల్లో తెలుగు భాషా దినోత్సవం



విశాలాంధ్ర -భీమవరం: తెలుగు భాషావారోత్సవాలను పురస్కరించుకుని గిడుగు రామమూర్తి జయంతి మహోత్సవాలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తెలుగు భాషా కోవిదుడు ఎస్.టి.వి.పి.రాజగోపాలాచార్యులను ఘనంగా సత్కరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, తెలుగు హెడ్ డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, డాక్టర్ అరవింద్ స్వామి పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు. డి.ఎన్.ఆర్. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి. శాంతకుమారి, వైస్ ప్రిన్సిపాల్ సోమరాజు, పరిపాలనాధికారి పి. రామకృష్ణరాజు, అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, టి.చిట్టిబాబు, యు.శ్రీరామరాజు, డి. ప్రశాంత్ కుమార్, పి . నరసింహారావు, ఆర్. సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు. ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గిడుగు రామమూర్తి జీవితం పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణంరాజు, హెచ్ఎంలు టి.శ్రీనివాస్,బి.యుగసుధ తదితరులు పాల్గొన్నారు.

# భాష శ్వాస వంటిది



భీమవరం అగస్టు 29 (ఎర్లిపోస్ట్) :: ప్రతి మనిషిని జాతిగా ప్రభావితం చేసి జంతువులను వేరు చేసేది భాషేనని అది మనిషికి శ్వాస వంటిదని ప్రసిద్ధ తెలుగు పండితులు, కవి విమర్శకుడు, శ్రీమత్తిరుమల వెంకట రాజగోపాలాచార్యులు అన్నారు. స్థానిక ఆర్.ఆర్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాష దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ తెలుగు భాషలో నన్నయ కాలం నుండి సముజ్వలైన సాహిత్యం లిఖించబడిందని ఈ భాషా సాహిత్యాలలో పట్టు సాధించిన వ్యక్తికి ఉత్తమ అభిరుచితో పాటు ప్రపంచంలో ఏ ఇతర భాష అయినా అవలీలగా వంట పడుతుందని తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతులు జన్మించి 160 సంవత్సరాలు దాటిన ఆయన చేసిన భాషా సేవలు ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు .పలు ప్రాచీన కావ్యాల నుండి పద్యాలను ధారణ చేసి విద్యార్థులు భాషా సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె ప్రసూన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు పునరుజ్జీవనం ప్రసాదించి సామాన్యుల చెంతకు చేర్చారన్నారు. కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాషలో ప్రావీణ్యం సాధించిన వ్యక్తులే మానసిక వికాసాన్ని సాధించి జీవన నైపుణ్యాలు సాధించగలరని తెలిపారు. అనంతరం వ్యక్తిత్వము వ్యాసరచన పోటీలలో విజయతలను బహుమతులతో అభినందించారు. గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పుష్పాలతో అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వి అరవిందస్వామి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మీకాంతం, డా వి రాజశేఖర్ , అమూల్యరావు , మల్లీశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రదర్శనలో రైతు పూర్ణప్రసాద్, అధ్యక్షురాలు రోజా, సభ్యులు

**జమీదింటకుర్రు(పెదపారుపూడి), న్యూస్‌టుడే:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, వందల సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షిస్తున్న రైతు కొల్లి పూర్ణప్రసాద్ కృషి స్ఫూర్తిదాయకమని గుడివాడ రోటరీ క్లబ్ అధ్యక్షురాలు యలమంచిలి రోజా అన్నారు. బుధవారం మండలంలోని జమీదింటకుర్రులో ఆదర్శరైతు పూర్ణప్రసాద్ ఆధ్వర్యంలో పొలాల గట్లపై బుధవారం 360 మొక్కలు నాటారు. దీనిలో భాగంగా అవగాహన ప్రదర్శన జరిపారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు మౌనిక, డాక్టర్ బాబుశ్రీకర్, వల్లూరుపల్లి రామకృష్ణ, ఉషారాణి, సర్పంచి పునుకొల్లు శివరాంప్రసాద్, ఏఎన్ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ రాజశేఖర్, గుడివాడ వారర్స్ క్లబ్ అధ్యక్షుడు చిననారాయణరెడ్డి, రావి హర్షచంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలోనే దిశానిర్దేశం అవసర

...మవరం అర్బన్, న్యూస్‌టుడే: విద్యా
...ఇంటర్మీడియట్ స్థాయి నుంచే
...కోర్సులపై తగిన అవగాహన కల్పిం
...కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధి
...సూచించారు. జిల్లాలో ప్రభుత్వ
...శాలల ప్రిన్సిపల్స్, అధికారులతో కలెక్ట
...లో మంగళవారం నిర్వహించిన
...మావేశంలో ఆమె మాట్లాడారు. ఏ
...ల్లో చేరితే ఎలాంటి ప్రయోజనాలు,
...శాలు ఉంటాయనే దానిపై విద్యార్థి దశలోనే వారికి సరైన దిశానిర్దేశం
...యాలన్నారు. ఒప్పంద అధ్యాపకుల బదిలీలపై సమీక్ష జరిపారు.
**ట్యాంకర్లతో నీటి సరఫరా..** పైపులైను పనులు పూర్తికాని జగనన్న కాల
...వేయాలని కలెక్టర్ ప్రశాంతి సంబంధిత

అధికారులతో సమావేశమైన కలెక్టర్ ప్రశాంతి

అధికారులను ఆదేశించారు. ...
అధికారులతో కలెక్టరేట్ సమ...
వారం నిర్వహించిన దూరద...
శంలో ఆమె మాట్లాడారు. ...
నిర్మాణం త్వరగా పూర్తి చేయ...
ఇంకుడు గుంతలు ఏర్పా...
న్నారు. ఉపాధిహామీ పథకం...
నసాగుకు సంబంధించి ప...
లను వెంటనే ప్రారంభించి ...
యాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న 'నాడు- నేడు' పన...
పూర్తి చేయాలన్నారు. డ్వామా పీడీ రాజేశ్వరరావు, గృహనిర్మా...
ఆర్‌సీ ఆనందకుమార్, డీఎల్‌డీవో అప్పారావు, డీఆర్‌డీఏ పీడీ...
డీఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**SEPTEMBER - 2023**



సాక్షి

# మనిషిని తీర్చిదిద్దేది భావవ్యక్తీకరణ నైపుణ్యాలే

సాక్షి, భీమవరం: మనిషిని మనిషిగా తీర్చిదిద్దేది భావవ్యక్తీకరణ నైపుణ్యాలేనని సుందర ఫౌండేషన్ అధ్యక్షుడు జి.సుందరరావు అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కమ్యూనికేషన్, నాయకత్వ నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహించిన అతిథి ఉపన్యాసంలో ఆయన రిసోర్స్ పర్సన్ హాజరై మాట్లాడారు. డిగ్రీ చదువులకు చేరువకాగానే గౌరవనీయమైన మనిషి స్థాయికి చేరడానికి నైపుణ్యాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అనంతరం సుందరరావును సత్కరించారు. కార్యక్రమంలో పి.అమూల్యరావు, ఎల్.నర్సింహరావు, కాకుమాని శ్రీనివాసరావు, జి.ఉమామహేశ్వరి, పి.భువనేశ్వరి పాల్గొన్నారు.

OFF ON HD

# భావ వ్యక్తీకరణతోనే కెరీర్



విశాలాంధ్ర–భీమవరం: భావ వ్యక్తీకరణతోనే నాగరికత పెరిగిందని, ప్రతి ఒక్కరూ భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకుని కెరీర్‌లో దూసుకుపోవాలని సుందర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.సుందరరావు అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎల్.నరసింహారావు, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, పి.అమూల్యరావు, జి.ఉమామహేశ్వరి, పి.భువనేశ్వరి, సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షి

## గొప్ప సంఘ సంస్కర్త.. గురజాడ

ఆకివీడు: దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ ఎలుగెత్తి చాటిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు అని ప్రిన్సిపాల్ కె.సుజాత కొనియాడారు. దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంత్యుత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మూఢనమ్మకాలు, దురాచారాల నుంచి ప్రజల్ని బయటకు తీసుకువచ్చేందుకు తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అన్నారు. కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలోని దుగ్మతల్ని గురజాడ కడిగివేశారని అన్నారు. తెలుగు అధ్యాపకులు ఓగేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాలపై ఎక్కుపెట్టిన అస్త్రం అప్పారావు సాహిత్యం అని కొనియాడారు. ఆయన రచనలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**'ఆర్ఆర్‌డీఎస్'లో గురజాడ జయంతి**

**సాక్షి, భీమవరం:** సాహిత్యమే ఆయుధంగా సాంఘిక దురాచారాలను అంతమొందించిన మహాకవి గురజాడ అప్పారావు అని ప్రజాకళాకారుడు చైతన్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన గురజాడ జయంతి సభలో ఆయన మాట్లాడారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు కాకుమాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సాహిత్యంతో సమాజ గమనాన్ని మంచి వైపు తిప్పి ఆచలనాన్ని వేగవంతం చేసిన కవినే మహాకవి అంటారన్నారు. గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, పి.రాజశేఖర్, సీహెచ్‌వీవీ సత్యనారాయణ, జి.ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**OCTOBER- 2023**

# వాహన చోదకులకు బాటసారులకు భద్రత దాడిస్ రోడ్



భీమవరం,అక్టోబర్ 10 (ఎర్లిపోస్ట్) : వాహన చోదకులకు బాటసారులకు భద్రత కల్పించే విధంగా పోలీసులతోపాటు దాడిస్ రోడ్ ఎంతో ఉపయోగపడుతుందని పూర్తి వాహన సమాచారాన్ని డాడిస్ రోడ్ యాప్ ద్వారా చేసుకోవచ్చునని భీమవరం ట్రాఫిక్ సిఐ దాస్ అన్నారు. ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల కమిటీ అధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన, దాడిస్ రోడ్ యాప్ బ్రోచర్ ను అందించారు. ట్రాఫిక్ సిఐ దాస్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని అన్నారు. పోలీసులు మీ వాహనాన్ని అపినప్పుడు డాడిస్ రోడ్ యాప్ ద్వారా అన్ని రికార్డులను చూపించవచ్చునని, సుమారు 8 రకాల సౌకర్యాలున్నాయని అన్నారు. డాడిస్ రోడ్ డైరక్టర్ వర్మ మాట్లాడుతూ యాప్ విది విధానాలపై వివరించారు. కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవగాహనపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పి శ్రీనివాస్ రావు, అధ్యాపకులు పి అమూల్యరావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

## రాజారామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర –భీమవరం:** నవంబర్ 9న నిర్వహించబోయే రాజా రామ్మోహన్ రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్‌ను ఆర్డీవో దాసి రాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆశయంతో చింతలపాటి మూర్తిరాజు అనేక విద్యాసంస్థలను స్థాపించారని తెలిపారు. భీమవరంలో కూడా ఈ కళాశాలతోపాటు హైస్కూల్స్ కూడా స్థాపించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ విద్యాసంస్థలన్నీ అభివృద్ధి పథంలో ఉన్నాయని స్వర్ణోత్సవాలు జయప్రదం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజేఎస్ ప్రసునా మాట్లాడుతూ 1973లో ఈ కళాశాల స్థాపించబడిందని, ఎంతోమంది ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సిబ్బంది అభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని, ఈ స్వర్ణోత్సవాలకు ఒక కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నవంబర్ 9 వరకు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, ధనుంజయరావు, పి.అమూల్య రావు, ఇందుకూరి ప్రసాదరాజు, బిహెచ్ వేంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.



సాక్షి

## డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**సాక్షి, భీమవరం:** వచ్చేనెల 9న జరిగే రాజా రామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్‌ను భీమవరం ఆర్డీవో దాసి రాజు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీజేఎస్ ప్రసూన మాట్లాడుతూ 1973లో ఈ కళాశాలను స్థాపించారని, ఎంతో మంది ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది కళాశాల అభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని, స్వర్ణోత్సవాలకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వర్ణోత్సవాలకు హాజరవుతున్నారని, ఎంతో మంది దాతలు సహకారాన్ని అందిస్తున్నారని, నవంబర్ 9వ తేదీ వరకు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ధనుంజయరావు, పి.అమూల్యరావు, ఇందుకూరి ప్రసాదరాజు, బీహెచ్ వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

7

## ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ



**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీఎస్‌వీ కృష్ణమోహన్ సోమవారం తెలిపారు. కాకినాడలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన పోటీల్లో వై.సుభాష్‌కుమార్, ఎం.లీలాకృష్ణ, చోడిశెట్టి హరినాగఅమూల్య, బి.మనోహర్, బి.సాయి, డి.ఎలీషా, ఎం.వెంకటేశ్, టి.వై.బి సాయిరాజ్, వీరవల్లి లక్ష్మీ శ్రీజ పతకాలు సాధించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర

## ఆర్.ఆర్.డి.ఎస్. విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర -భీమవరం:** కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సాబర్ విభాగంలో రజిత పతాకాన్ని పొందారని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఫెన్సింగ్ లో గెలుపొందిన బి.మనోహర్, బి.సాయి, డి.ఎలీషాలను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.అరవిందకుమార్, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**NOVEMBER- 2023**

## విద్యా ప్రదాత చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



విశాలాంధ్ర

# గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు




విశాలాంధ్ర -భీమవరం: గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని, సమాజాభివృద్ధికి పునాదులని డీఎన్నార్ విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అన్నారు. డీఎన్నార్ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రంథాలయాలులేని షమాజాన్ని ఊహించలేమన్నారు. సమాజ వికాసం గ్రంథాలయాలతోనే సాధ్యమని విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పలుపోటీల్లో గెలుపొందిన విద్యార్థిలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శాంతకుమారి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ సోమరాజు, లైబ్రేరియన్ ఎం.వెంకట్, పి.జి. లైబ్రేరియన్ కె.వి.విజయలక్ష్మి, ఆర్.ఆర్.డి.ఎస్. లైబ్రేరియన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తాజా ...ండా ఆడా    అమెరికా సూపర్‌సోనిక్ జెట్...

వ్యాసరచనలో.. **భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వి. తేజశ్రీని ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆమెను ప్రిన్సిపల్ ప్రసూన, అధ్యాపకులు అభినందించారు.

---

# విశాలాంధ్ర

## ఆర్.ఆర్.డి.ఎస్. విద్యార్థిని ప్రతిభ

**విశాలాంధ్ర –భీమవరం:** విద్యార్థులు చదువుతో పాటు కోకరిక్యులర్ కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని ఆర్.ఆర్. డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. శ్రీసత్యసాయి సేవా సంస్థ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పలు పోటీల్లో కళాశాల విద్యార్థిని వి.తేజస్విని వ్యాస రచన విభాగంలో ద్వితీయ స్థానం పొందింది.



ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినిని అభినందించి మెమెంటో, సర్టిఫికెట్, పుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీ కాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ పి.అరవిందస్వామి, డాక్టర్ ధనుంజయ్, పి.అమూల్యరావు, ఎల్.నరసింహం, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

**JAN -2022**

బుధవారం 5 జనవరి 2022

## బ్రెయిలీకి నివాళి

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** అంధుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని వక్తలు అన్నారు. బ్రెయిలీ జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఉద్దరాజు వెంకటసుబ్బరాజు మెమోరియల్ ఆసుపత్రి అధినేత యూవీ రమణరాజును సన్మానించారు.

**కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే:** ...

## ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలి



**విశాలాంధ్ర –భీమవరం:** ప్రతి విద్యార్థి పారిశ్రామికవేత్తగా, వ్యాపారవేత్తగా రాణించి దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భూమిక పోషించాలని ఆర్. ఆర్. డి. ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జె.కె.ప్రసూన అన్నారు. గురువారం కళాశాలలో జరిగిన "కామర్స్ కార్నివాల్"లో విద్యార్థులు తాము రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించి విమర్శకులచేత ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంటరెప్రన్యూర్ గా ఎదిగితే పది మందికీ ఉపాధి కల్పించవచ్చన్నారు. విద్యర్థులు ఉద్యోగాల కోసం చూడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలనో అమె సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, డాక్టర్ ఎ.నాగరాజు, డాక్టర్ పి.రాజశేఖర్, సత్యనారాయణ, ఎం.వెంకటేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం పదిలం



**విశాలాంధ్ర –భీమవరం:** ఓటే వజ్రాయుధమని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాయని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జె.కె. ప్రసూన అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎక్కడైతే స్వేచ్ఛగా కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగిస్తారో ఆ దేశంలో ప్రజాస్వామ్యం పదికాలల పాటు వర్థిల్లుతుందని అన్నారు. నేటి యువత రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యేలా చూడడమే ఓటరు దినోత్సవ లక్ష్యమన్నారు. జిల్లా స్థాయిలో ఓటు హక్కుపై తణుకులో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం పొందిన శివసాయి మల్లయ్యను మెమెంటోతో సత్కరించారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, డాక్టర్ ఎ.నాగరాజు, డాక్టర్ పి.రాజశేఖర్, సత్యనారాయణ, ఎం.వెంకటేష్, సిబ్బంది, విద్యర్థులు పాల్గొన్నారు.

**FEB -2022**

# ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి ఆర్థికసాయం



**భీమవరంలోని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాలకు విరాళం అందిస్తున్న వెంకట సుబ్బరాజు**

భీమవరం: విద్యార్థుల ఉన్నతికి, కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వెంకటసుబ్బరాజు అభినందనీయుడని భీమవరం ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన అన్నారు. ఆర్ఆర్డీఎస్ కళాశాలలో అధ్యాపకేతర సిబ్బందిగా సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కళాశాల సైన్స్ విభాగం అభివృద్ధికి అల్లూరి వెంకట సుబ్బరాజు రూ.10 వేలు విరాళంగా అందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజంలో ఉన్న సంపన్నులు అవసరం ఉన్న ఇతర రంగాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలన్నారు.

# బ్యాంకులతోనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం



విశాలాంధ్ర-భీమవరం: బ్యాంకింగ్ సేవలు అతి సామాన్యుడికి కూడా అందుబాటులో కొచ్చాయని బ్యాంకు ఖాతాల్లో పొదుపు చేసుకుంటే అది దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆర్ఆర్‌డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.కె.ప్రసాద అన్నారు. కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది విద్యార్థులకు జీరో బ్యాలెన్సు ఖాతాలను అందచేసి ఇ-ఆక్షన్‌పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజలంతా బ్యాంకులో తమ డబ్బును దాచుకున్నప్పుడే దేశం సుస్థిరాభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా బరోడా బ్యాంకు సీనియర్ మేనేజర్ కె.వి.నాగరాజు ఇ-ఆక్షన్‌పై విద్యార్థులకు సెమినార్ నిర్వహించి బ్యాంకింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు, పెట్టుబడి, పొదుపు, రుణాల మంజూరు తదితరాంశాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం



భీమవరం ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి విరాళం చెక్కును అందిస్తున్న శ్రీనివాసరాజు తదితరులు

భీమవరం: పట్టణంలోని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి వేగేశ్న వెంకటశ్రీ నివాసరాజు, కృష్ణవేణి దంపతులు రూ.లక్ష విరాళంగా అందించారు. గురువారం కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూనకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో నూతనం గా సైన్స్ కోర్సులు ప్రారంభించామని, దీనికి అనుగుణంగా కళాశాల అభివృద్ధికి దాతల సహ కారం అర్థించడంతో శ్రీనివాసరాజు తన సోదరుడు వేగేశ్న సుబ్బరాజు జ్ఞాపకార్థం రూ.లక్ష విరాళం అందించారన్నారు.

సాక్షి
పశ్చిమగోదావరి

# నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

భీమవరం: విద్యార్థులు తమలోని నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించుకుని జీవితంలో సువర్ణావకాలను అందిపుచ్చుకోవాలని ఐబీఎం కంపెనీ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ మేనే జర్ హరిప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్ఆర్డీ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ వీకేజె ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రతిభ



అంతరకళాశాలల కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని అంతరకళాశాలల కరాటే పోటీల్లో భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వీకేజె ప్రసూన చెప్పారు. శుక్రవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన సందర్భంగా వివరాలను విలేకరులకు తెలిపారు. ఇటీవల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అంతర కళాశాలల కరాటే పోటీలు నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పి.బాలసాయి, రూపేష్ కరాటే పోటీల్లో పాల్గొని కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ సతీష్, అధ్యాపకులు పి.రాజశేఖర్, పి.అరవిందస్వామి, కె.శ్రీనివాసరావు, జి.ఉమామహేశ్వరి, జె.మణి, జి.రంగమణి పాల్గొన్నారు.

# విద్యార్థులు జాతి నిర్మాణంలో భాగం పంచుకోవాలి



విశాలాంధ్ర – భీమవరం: సానుకూల దృక్పథంతో విద్యనభ్యసిస్తూ జాతి నిర్మాణంలో భాగం పంచుకోవాలని పదిమందికి స్ఫూర్తిగా నిలవాలని ప్రముఖ నేత్ర వైద్యులు యు.వి. రమణరజు అన్నారు. ఆర్ఆర్‌డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు, స్టూడెంట్ యూనియన్ ప్రారంభోత్సవ కార్యక్ర మాలు ఆదివారం కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కోకరికులమ్ కార్యక్రమాల్లో కూడా పాల్గొని నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. మరో అతిథి రిటైర్డ్ డి.ఇ.ఓ. ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు పెరుగుతున్నాయని దాతలు కూడా ముందుకొచ్చి సాయమం దిస్తున్నారని తల్లితండ్రులు కార్పొరేట్ మోజులో పడకుండా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహించాలన్నారు. కళాశాల స్థాపించింది మొదలు నేటి వరకు కళాశాల విద్యార్థులు ఆల్ రౌండ్ ప్రతిభతో ముందుకెళు న్నారని చాల ఆనందంగా ఉందన్నారు. అనంతరం జాతి నిర్మాణంలో భాగం పంచుకుంటామని విద్యార్థులఉ ప్రతిజ్ఞ చేశారు. అతిథులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్‌ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎ.వి.సుబ్బరాజు, డాక్టర్ పి.అరవిం దస్వామి, డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ పి.రాజశేఖర్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
పశ్చిమగోదావరి

1/7

అందజేశారు. ప్రిన్సిపాల్ కె.బ్రహ్మరాజు, కె.వి.సుబ్బరాజు, సీతారామరెడ్డి పాల్గొన్నారు. యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.కె.జె ప్రసూన అన్నారు. నైపుణ్యాలతో దేశాభివృద్ధికి దోహదం చేయాలని అన్నారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ పి.అరవింద స్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు. భారతీయ విద్యా భవన్స్‌లో డైరెక్టర్ డాక్టర్ బీవీ శేషగిరిరావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం రెండు వైపులా పదునున్న కత్తి వంటిదన్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని మానవాళి శ్రేయస్సుకు ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ ఎల్.వీ. రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ కె.వీరేంద్రనాథ్, పీ.ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

**MARCH -2022**



## జాతీయస్థాయికి ఎదగాలి

**విశాలాంధ్ర–భీమవరం:** జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు పేరుతేవాలని ఆర్ఆర్‌డిఎస్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. ఇటీవల కాకినాడలో జరిగిన నన్నయ్య యూనివర్శిటీ ఇంటర్ కాలేజియోట్ కుస్తీ పోటీల్లో రజత, కాంస్య పతకాలు సాధించిన కళాశాల విద్యార్థులు పి.నాగగోపిరాజు, కె.గణేష్‌కుమార్‌లకు గురువారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో ఆల్ రౌండ్ ప్రతిభ కనపరచడానికి కళాశాలలో ఎన్నో మౌలిక వసతులు కల్పించామని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ ఎ.అరవిందస్వామి, డాక్టర్ కె.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ సతీష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు


బహుమతులు అందుకున్నవిజేతలతో అధ్యాపకులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన పోటీల్లో భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇద్దరు బహుమతులు అందుకున్నారని ప్రధానాచార్యులు డాక్టర్ వీకేజే ప్రసూన తెలిపారు. వ్యాస రచనలో ద్వితీయ స్థానంలో బి.లిఖిత(బీకాం మొదటి ఏడాది), వక్తృత్వ పోటీలో చక్రధర్ చౌదరి(తృతీయ బీఏ) తృతీయ స్థానం సాధించారు. సంయుక్త కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న ఇద్దరు విద్యార్థులను కళాశాలలో మంగళవారం అభినందించారు.

సాక్షి పశ్చిమగోదావరి 1/7

## ఆర్ఆర్‌డీఎస్ అభివృద్ధికి వసుధ సహకారం


కళాశాలలో మంతెన వెంకటరామరాజు, కృష్ణంరాజులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అన్నారు. గురువారం కళాశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించడానికి రూ.1.50 లక్షల విలువైన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను వసుధ ఫౌండేషన్ ద్వారా అందించామని చెప్పారు. కళాశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామన్నారు. అనంతరం వెంకట్రామరాజు, కృష్ణంరాజులను సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పాతపాటి సర్రాజు, కళాశాల ప్రిన్సిపాల్ వీకేఎస్ ప్రసూన, ఇందుకూరి ప్రసాదరాజు, కంతేటి వెంకట్రాజు, లక్ష్మణవర్మ పాల్గొన్నారు.

ఆదివారం 20 మార్చి 2022

# భీమవరం

• భీమవరం • ఉండి

### ...నుంచి ఎంపీటీసీ సభ్యులకు శిక్షణ

### అభివృద్ధి పనులపై సమీక్ష

### 22న అప్రెంటిస్ షిప్...



### సైకిళ్లపై కాశీ యాత్ర

### ...కాలమ్మ జాతర ప్రారంభం

## విభిన్న అంశాల్లో రాణిస్తూ..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:





### డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



**APRIL -2022**

# శ్రీ శ్రీ జయంతి వేడుక

చింతలపూడి క్షేమ వాహిని న్యూస్:



ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీని స్మరించుకొని మన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గా డా. ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజవీదుల్లోనూ, పండితుల చర్చాగోష్ఠుల్లోనూ, రాజదర్బారుల్లోనూ మాత్రమే వెలుగుతున్న తెలుగు సాహితీ సొరభాల్ని, సామాన్యుడి చెంతకూ, మట్టివీధుల వరకూ.. తీసుకొచ్చిన మహాకవి శ్రీశ్రీ అని కొనియాడారు. ముఖ్య అతిధి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమవరం నుండి డా కే శ్రీనివాసరావు తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన ఆంధ్రులందరికీ చిరస్మరణీయుడు అని మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది అని రాబోయే ప్రపంచం ఎలా ఉండాలో ప్రసంగించారు. గౌరవ అతిథి న్యాయవాది గా ఎం రామేశ్వర్ కుమార్ శ్రీ శ్రీ రచనలలో 1950లో ప్రచురించబడిన 'మహాప్రస్థానం' అనే కవితా సంపుటి తెలుగుసాహితీ అభిమానుల మనసుల్లోనే కాకుండా..సామాన్య ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలిచిపోయింది అని అందుకే ఓ మహాకవి అయ్యారని ఆవేశంతో మాట్లాడారు. కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ సయ్యద్ సమీర్ ఆ సిస్ కళాశాల అంటే కళలకు నిలయం అని మీలో ఉన్న కళలను బయటికి తీస్తేనే మీకంటూ ఒక ప్రత్యేక స్థానం లభిస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు దాజ శ్రీనివాసరావు డాక్టర్ బి సరస్వతి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి 1/7

# ఆర్ఆర్‌డీఎస్ అభివృద్ధికి వసుధ స

భీమవరం: పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అన్నారు. గురువారం కళాశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించడానికి రూ.1.50 లక్షల విలువైన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను వసుధ ఫౌండేషన్ ద్వారా అందించామని చెప్పారు. కళాశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామన్నారు. అనంతరం వెంకట్రామరాజు, కృష్ణంరాజులను సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పాతపాటి సర్రాజు, కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసాదరాజు, కంతేటి వెం పాల్గొన్నారు.



కళాశాలలో మంతెన వెంకట కృష్ణంరాజులను సత్కరిస్తున్న

**MAY -2022**

# సర్వేను యజ్ఞంలా చేపట్టండి

## - ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన

విశాలాంధ్ర -భీమవరం: ప్రజలకు కావాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, కనీస వసతుల కల్పన కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు ద్వారా వెలుగులోకి తీసుకురావాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు కార్యక్రమంలో బాగంగా కళాశాల విద్యార్థులు పట్టణంలో పలు ప్రాంతాల్లో సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాజెక్టును యజ్ఞంలా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రాజెక్టు ద్వారా ఇచ్చే నివేదిక ఎంతో ఉపయుక్తంగా ఉండాలన్నారు. మొదటి వారంలో ఆయా ప్రాంతాల్లో సమస్యలు గుర్తించడం, రెండో వారంలో వాటిపై పైరవీలకు అవగాహన సదస్సులు నిర్వహించడం, మూడో వారంలో సమస్యలు పరిష్కారానికి సమాచారాన్ని సేకరించడం, నాలుగో వారం ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందచేయాలన్నారు. అనంతరం ప్రాజెక్టు మెంటార్ డాక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో విద్యార్థి బృందాలు పలు ప్రాంతాల్లో సర్వే చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో సర్వే

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములయ్యేలా కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉందని ఆర్ఆర్‌డీఎస్ ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన తెలిపారు. దీనికోసం విద్యార్థుల బృందాలు ఇంటింటికీ వెళ్లి సమస్యల వివరాలను నమోదు చేస్తారన్నారు. కళాశాల డిగ్రీ విద్యార్థులతో బృందాలు ఏర్పాటు చేసి అధ్యాపకుల పర్యవేక్షణలో సర్వే చేస్తామని చెప్పారు.

భీమవరం

• భీమవరం • ఉండి

**JUNE -2022**

సాక్షి
పశ్చిమగోదావరి



## ప్రతి రోజూ వ్యాయామం శ్రేయస్కరం

సాక్షి, భీమవరం: ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వ్యాయామం చేయడం శ్రేయస్కరమని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) పి.సురేంద్ర బాబు అన్నారు. పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన, పి.అరవింద స్వామి పాల్గొన్నారు.

కోడె యుగంధర్‌ను శనివారం భీమవరం ర

## అపూర్వ కలయి

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్‌సీహెచ్‌బీఆర్
స్కూల్ 1996–97 బ్యాచ్ పదవ తరగతి పూ
ర్థుల ఆత్మీయసమ్మేళనం శనివారం నిర్వహి
ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ
కలిగొట్ల గోపాల శర్మ, కే.శ్రీహరి రాజు మా
25 ఏళ్ల క్రితం తమ వద్ద విద్యనభ్యసించి నే
రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను చ
ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యా
కలిసి అలనాటి మధుర స్మృతులను నెమర
న్నారు. పూర్వపు ఉపాధ్యాయులను సత్క

## ఆర్ఆర్‌డీఎస్ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు

సాక్షి, భీమవరం: పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, ఇంగ్లిష్, తెలుగు విభాగాల ఆధ్వర్యంలో వివిధ సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన గురువారం చెప్పారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో జర్నలిజం కోర్సు, కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్టాక్ మార్కెట్ అపరేషన్స్, టాలీ విత్ జీఎస్టీ కోర్సులు, ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో హ్యూమన్ వాల్యూస్ అండ్ ప్రొఫెషనల్ ఎథిక్స్ సరిఫికెట్ కోర్సులు ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నామని, కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభిస్తున్న దృశ్యం

# సామాజిక, ఆర్థిక సర్వేలో ఆర్ఆర్డీఎస్ విద్యార్థులు



భీమవరంలో సర్వే చేస్తున్న ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వకళాశాల విద్యార్థులు

సాక్షి, భీమవరం: సమాజ అధ్యయనం, సమస్యల పరిష్కారం వంటి నిర్మాణాత్మక కార్యక్రమల్లో విద్యార్థులను భాగస్వాములు చేయడానికి కళాశాల విద్యా కమిషనరేట్, ఉన్నత విద్యామండలి సంయుక్తంగా కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టును రూపొందించినట్లు భీమవరం ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన శుక్రవారం చెప్పారు. దీనిలో భాగంగా తమ కళాశాల విద్యార్థులు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహిస్తున్నారన్నారు. నాలుగు వారాల పాటు నిర్వహించే ఈ సర్వేలో మొదటిగా ప్రాంతీయ సమస్యలను గుర్తించడం, రెండో వారంలో అవగాహన సదస్సులు నిర్వహించడం, మూడవ వారంలో సమస్య పరిష్కారం కోసం సమాచార సేకరణ, నాలుగో వారంలో సమగ్రమైన ప్రాజెక్టును తయారుచేసి ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖకు పంపిస్తామన్నారు. దీనికి గాను తమ కళాశాల విద్యార్థులను గ్రూపులుగా విభజించి అధ్యాపకులను మెంటర్లగా నియమిస్తామని ప్రసూన తెలిపారు.

---



ందం



...తో మాట్లాడుతున్న పీపీఎల్

...త్వం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్... త్యవతి, ఉపసర్పంచ్ నడింపల్లి (రాంబాబు), వైఎస్సార్‌సీపీ ...కుడు గంధ్రాజు రాజేష్ ఆధ్వర్యం... ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అం... లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుం... వరకు పథకాల ద్వారా లబ్ధి సమ... అన్నారు. కార్యక్రమంలో ఎం... శ్రీహరినారాయణరాజు, ఎంపీ... ...బార్గవి, గ్రామ కార్యదర్శి ఎస్... నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ ...రు.

## మానవ తప్పిదాలతో భూసారానికి ముప్పు



ఆర్ఆర్డీఎస్ కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎడారీకరణ కరువు పోరాట దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఎకోక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ మానవుడు చేస్తున్న భూక్షయానికి కృత్రిమ ఎడారులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో జనాభాలో సగం మందికి నీటి కొరత ఏర్పడనుందని హెచ్చరించారు. అడవుల నిర్మూలన, అతిగా మైనింగ్ కార్యకలాపాలు, పారిశ్రామిక వ్యర్థాల కలుషితం వంటి మానవ తప్పిదాల వల్ల భూసారం దెబ్బతింటోందన్నారు. ఇటువంటి తరుణంలో ప్రకృతిహిత వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి నీటి కాలుష్యాన్ని అరికట్టడం అందరి బాధ్యతని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎకో క్లబ్ కన్వీనర్ కాకుమాని శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం అధ్యాపకులు పాల్గొన్నారు.

# విలు విద్యను ప్రోత్సహించాలి



విశాలాంధ్ర -భీమవరం: మన సంప్రదాయ విలు విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్స హించాలని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. శుక్రవారం కళాశాలలో విలు విద్యా శిక్షణా శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ నెల రోజులు శిబిరం నిర్వహిస్తామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ద్రోణాచార్య స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ మన్నే శివనాగరాజు, ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, పిడి సిహెచ్ సతీష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ వ్యాయామం శ్రేయస్కరం

సాక్షి, భీమవరం: ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వ్యాయామం చేయడం శ్రేయస్కరమని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) పి.సురేంద్ర బాబు అన్నారు. పట్టణంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన, పి.అరవింద స్వామి పాల్గొన్నారు.

కోడి యుగంధర్‌ను శనివారం భీమవరం ర

## అపూర్వ కలయ

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్‌సీహెచ్‌బీఆర్ స్కూల్ 1996–97 బ్యాచ్ పదవ తరగతి పూ ర్వుల ఆత్మీయసమ్మేళనం శనివారం నిర్వహి ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ కలిగొట్ల గోపాల శర్మ, కే.శ్రీహరి రాజు మా 25 ఏళ్ల క్రితం తమ వద్ద విద్యనభ్యసించి నే రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను చ ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యా కలిసి అలనాటి మధుర స్మృతులను నెమర న్నారు. పూర్వపు ఉపాధ్యాయులను సత్క



## డిగ్రీ కళాశాలలో విలువిద్య శిక్షణ

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది నుంచి విలు విద్య శిక్షణ ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ వీకేఎస్ ప్రసూన తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి సీహెచ్ సతీష్ పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు.

సాక్షి
పశ్చిమగోదావరి
1/4

## విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. యూత్‌రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రూపింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన పాల్గొన్నారు.

క్లుప్తంగా

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విరాళం



కళాశాల అభివృద్ధికి విరాళం అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సైన్స్ కోర్సులకు అవసరమైన అభివృద్ధి కోసం రిటైర్డ్ అధ్యాపకుడు ఇందుకూరి సత్యనారాయణరాజు రూ.10 వేల విరాళాన్ని కళాశాల ప్రిన్సిపాల్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (బీజెడ్‌సీ) కోర్సులు ప్రారంభించినట్లు చెప్పారు. తమ కళాశాలలోనే అధ్యాపకుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సూర్యనారాయణరాజు విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# రహదారుల

- రూ.31.12 కోట్లతో రోడ్ల నిర్మాణాలు
- భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- రోడ్లపై నాడు – నేడు ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలన

భీమవరం (ప్రకాశం చౌక్): పట్టణంలో రోడ్ల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పట్టణంలో అభివృద్ధి చేసిన రోడ్లకు సంబంధించి నాడు – నేడు ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో నాడు అధ్వానంగా ఉన్న రోడ్లను ప్రాధాన్యతా క్రమంలో నేడు అభివృద్ధి చేస్తున్నామన్నారు. వార్డుల్లో తాను పర్యటించి చూసిన రోడ్లు, ప్రజలకు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు ప్రజాభీష్టం మేరకు నిర్మాణం చేస్తున్నామన్నారు. కరోనా విపత్తు సమయంలో రోడ్ల నిర్మాణం జాప్యం కాగా తర్వాత వేగంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణం చేశామన్నారు. రూ 31.12 కోట్లతో పట్టణంలో రోడ్లు నిర్మాణ పనులు చేపట్టగా, అందులో రూ.8.50 కోట్లతో చేపట్టిన 47 రోడ్లు నిర్మాణం పూర్తి చేశామన్నారు. రూ 4.72 కోట్లతో చేపట్టిన 9 రోడ్ల పనులు నిర్మాణంలో ఉన్నాయ



సాక్షి పశ్చిమగోదావరి

## కళాశాల అభివృద్ధికి విరాళం



కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూనకు విరాళం చెక్కు అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కళాశాల పూర్వ విద్యార్థి బుధవారం రూ.10 వేలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీజేకే ప్రసూన మాట్లాడుతూ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన సైన్స్ కోర్సుల అభివృద్ధికి ఈ మొత్తాన్ని వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి 1/4

## ఘనంగా గురు పౌర్ణమి పూజలు





---

విశాలాంధ్ర – ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఉంగుటూరు జెడ్పీటీసీ సభ్యురాలు కె.జయ లక్ష్మీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల గోపి, ఎంపీటీసీ సభ్యుడు పేడ అప్పన్న ,విద్యా కమిటీ చైర్మన్ శానం లక్ష్మణ్ రావు, ఉపాధ్యక్షులు గంజి రవి, వార్డు సభ్యుడు శానం సత్తిబాబు, ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి



విశాలాంధ్ర –భీమవరం: ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తనను కలిసిన ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో ఆయన మాట్లాడుతూ కళాశాలకు కొత్త కోర్సులు రావడానికి, మౌలిక వసతులకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెలాఖరులోగా టిడ్కో లబ్ధిదారులకు గృహాలు అందచేస్తామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం టిడ్కో, హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ తొలి విడతగా 1984 మంది లబ్ధిదారులకు అందచేస్తారన్నారు. కార్యక్రమంలో టిడ్కో ఈఈ స్వామి నాయుడు, డీఈ పాపారావు, మేనేజర్ సుధాకర్, జేఈ పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి



విశాలాంధ్ర – అనపర్తి : స్థానిక బాబా నగర్ (బివెల్‌టిడి వద్ద) సాయి మందిరంలో గురు పౌర్ణమి అష్టమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండి

# జనాభా విస్ఫోటనాన్ని అదుపు చేయాలి



**విశాలాంధ్ర-భీమవరం:** జనాభా విస్ఫోటనాన్ని అదుపు చేయకపోతే పర్యవసానాలు తప్పవని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన హెచ్చరించారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో సోమవారం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో పర్యావరణం అదుపుతప్పుతుందని, ఆహార సంక్షోభం తప్పదని సహజ వనరులకు విఘాతం కలుగుతుందన్నారు. పెరుగుతున్న జనాభా మూలంగా సంభవించే అనర్థాలపై విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం

సాక్షి, భీమవరం: భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన చెప్పారు. కళాశాలలో శనివారం అడ్మిషన్లు ప్రారంభించిన సందర్భంగా ఆమె వివరాలను వెల్లడిస్తూ బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చునన్నారు. దరఖాస్తులను కళాశాలలోనే ఆన్‌లైన్ చేయనున్నామన్నారు. కళాశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్న దృశ్యం



7

## ఉద్యమ నేతల స్ఫూర్తితో ముందడుగు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** స్వాతంత్ర్య ఉద్యమ నేతల స్ఫూర్తితో విద్యార్థులు ముందడుగు వేయాలని ఆర్ ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పీకేజే ప్రసూన అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కళాశాల నుంచి ఏఎస్ఆర్ నగర్‌లో 30 అడుగుల ఎత్తయిన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వరకు శనివారం విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శన నిర్వహించారు.

సీతారామరాజు విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు

## ...డళ్లన్నీ కిటకిట

**...వరం పట్టణం, న్యూస్‌టుడే:** ...రం పట్టణంలో పలు కూడళ్లు ... కోరల్లో చిక్కుకోవడంతో శని... సాయంత్రం దాదాపు 2 ... పాటు వాహన చోదకులు ...ు పడ్డారు. అంబేడ్కర్ కూడలి ... గోదుకు వెళ్లేందుకు అనుమతులు ... వంతెనకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపో...యాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఎదురయ్యే ... అధికారులు దృష్టి

భీమవరంలో చిన్న వంతెనపై నిలిచిపోయిన వాహనాలు

← Eastwest300...

మదిణాసి కాంతి, రామలక్ష్మి, సామవేదం వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుష్పరాజ్ మృతి బాధాకరం

**విశాలాంధ్ర– వీరవాసరం :** మాజీ మంత్రి జెఆర్ పుష్పరాజ్ అకాల మరణం తనకు ఎంతో బాధ కల్గించిందని జనసేన మండలాధ్యక్షుడు గుండా రామకృష్ణ అన్నారు. ఆయన, నేను జై ఆంధ్ర కాలం నుండి జనత, లోక్ దళ్, తెలుగుదేశం తదితర పార్టీలలో ఎన్నో పదవులను నిర్వహించామని గుర్తు చేశారు. చివరిసారిగా ఆయనతో కేంద్రమంత్రి అజిత్ సింగ్ కార్యక్రమంలో కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పుష్పరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## రెడ్‌క్రాస్ సేవలు అమోఘం



**విశాలాంధ్ర –భీమవరం:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్లిష్టమైన సమయాల్లో కీలక సమయాల్లో తన సేవలందిస్తూ ఎందరికో ప్రాణదానం చేస్తుందని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. శుక్రవారం కళాశాల యూత్ రెడ్ క్రాస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు రెడ్ క్రాస్ సేవల్లో భాగం పంచుకుని జాతికి సేవలందించాలని చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ మల్లేశ్వర రావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం



**విశాలాంధ్ర – వేలేరుపాడు :** మండలంలో తాటకూరుగొమ్ము గ్రామ పంచాయతీ పరిధిలో నహారపల్లి గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. రేపాకగొమ్ము మార్కెట్ ప్రాంతంలో శ్రీరాంపురం గ్రామంలో కొత్రాజులగూడెంలలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి ఎస్. బాలాజి మాట్లాడుతూ వరదముంపు నుంచి తేరుకున్న గ్రామాల్లో పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో పేరుకున్న బురద, మట్టి, వ్యర్థపదార్థాలను తొలగించే కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు.

# AUGUST -2022




## జాతి సమైక్యతకు విద్యార్థులు పునరంకితం కావాలి

**విశాలాంధ్ర -భీమవరం:** స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తితో జాతి సమైక్యత, సమగ్రతలకు విద్యార్థులు పునరంకితం కావాలని ఆర్.ఆర్.డిఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన పిలుపునిచ్చారు. అజాదికా అమృత మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రభుత్వ పాలనా శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమంపై పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో జాతి నిర్మాణంలో భాగం పంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి మువ్వన్నెల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

తాజా ఉందంటే? (25-08-2022) Delhi Politic

## దంత వైద్య శిబిరం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దంత వైద్య ఉచిత శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నిత్యం దంతాలను శుభ్రం చేసుకోకపోతే పలు రుగ్మతలు వస్తాయన్నారు. ప్రిన్సిపల్ వీకేఎస్ ప్రసూన, అధ్యాపకులు పాల్గొన్నారు.

<u>**SEPETEMBER -2022**</u>

లపై ఇంటింటి సర్వే చేశారు.

# ఆత్మవిశ్వాసంతో ముందడుగు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే**

గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ త్రోబాల్ రాష్ట్ర జట్టులో స్థానం పొందారు భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థిని గుబ్బల లక్ష్మీ సత్యదుర్గా భవాని. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటిన ఆమె జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపల్ వి.కె.జె ప్రసూన, అధ్యాపకులు అభినందించారు.



జీఎల్ఎస్‌డీ భవాని

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..** భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామానికి చెందిన భవాని తల్లిదండ్రులు నాగమణి, సత్యనారాయణ. వీరి కుటుంబంలో గతంలో క్రీడాకారులు లేరు. చిన్ననాటి నుంచి ఆటల్లో రాణిస్తుండటంతో ఆమెను తల్లిదండ్రులు ప్రోత్సహించారు. పాఠశాలలో చదువుకునే రోజుల్లో అండర్-17 జాతీయస్థాయి త్రోబాల్ పోటీలు హరియాణాలోని పానిపట్టులో జరిగాయి. ఆ పోటీల్లో ప్రతిభ చూపి ప్రత్యేక బహుమతి సొంతం చేసుకున్నారు. కొవిడ్ సమయంలో ఇంటికే పరిమితమైనా సాధన కొనసాగించారు. డిగ్రీ కోర్సులో చేరిన తర్వాత వ్యాయామ అధ్యాపకుడు ఎం. శివనాగరాజు సూచనలతో మరోసారి సత్తాచాటుతున్నారు. విజయవాడలో జరిగిన పోటీల్లో ప్రతిభతో అండర్-19 పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 22 నుంచి 25 వరకు తమిళనాడులో దుండిగల్లులో జరిగే ఈ పోటీల్లో రాణించేలా సాధన కొనసాగిస్తున్నట్లు భవానీ చెప్పారు. జాతీయ స్థాయి క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి

1/22

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు**

సాక్షి, భీమవరం: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన సోమవారం తెలిపారు. ఈనెల 10, 11 తేదీల్లో విజయవాడలో జరిగే పోటీల్లో తమ విద్యార్థులు జి.భవాని, పి.బాలసాయి, బి.లిఖిత జిల్లా జట్టు తరఫున పాల్గొంటారన్నారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** విజయవాడలో ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎంపికైన జి. భవాని, పి. బాలసాయి, బి. లిఖితలను కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన, అధ్యాపకులు సోమవారం అభినందించారు.

# క్రీడల్లో ఆర్ఆర్‌డీఎస్ విద్యార్థుల ప్రతిభ

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై పురస్కారాలు అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన తెలిపారు. శుక్రవారం పురస్కారాలు పొందిన విద్యార్థులను అభినందించారు. బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి బర్నాల సాయి ఇటీవల భీమవరంలో నిర్వహించిన రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో స్వర్ణ, రెండు రజత పతకాలు సాధించాడన్నారు. అలాగే ఈ నెల 23 నుంచి వారం రోజుల పాటు తమిళనాడులో నిర్వహించిన జాతీయ స్థాయి త్రోబాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని భవాని పాల్గొన్నట్లు ప్రసూన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను



రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థి సాయిని అభినందిస్తున్న దృశ్యం

ప్రిన్సిపాల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, అధ్యాపకులు పి.అరవిందస్వామి, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## జాషువాకు నివాళి

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** మహాకవి గుర్రం జాషువా జయంతిని భీమవరం ఆర్ఆర్ డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన, అధ్యాపకులు జాషువా చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఆయన రచనల విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

22-9-2022

## జాతీయకవి, విశ్వకవి గురజాడ

### ఏబిఎస్ వీకే కన్వీనర్ రాధాకృష్ణ



[illegible]

## దేశాభివృద్ధిలో పోస్టాఫీసులది కీలక పాత్ర



**విశాలాంధ్ర -భీమవరం:** దేశాభివృద్ధిలో పోస్టాఫీసుల పాత్ర కీలకమని భీమవరం హెడ్ పోస్టాఫీసు సీనియర్ మేనేజర్ సిహెచ్ సుబ్బారావు అన్నారు. 'ఆర్థిక చేరికలో పోస్టాఫీసు పాత్ర' అనే అంశంపై బుధవారం ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశంలో కుగ్రామాలకు సైతం విస్తరించి ప్రజలతో పెనవేసుకున్న ఘనత పోస్టాఫీసుదేన్నారు. పోస్టాఫీసులు అందిస్తున్న ఆర్థిక సేవా కార్యక్రమాలతో ప్రజలు స్వావలంబన సాధిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. తాము సంస్థలో విద్యార్థులకు ఇంటర్నషిప్ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**విశాలాంధ్ర -భీమవరం:** తమ విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి పతకాలు సాధించడం ఆనందంగా ఉందని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. జాతీయ స్థాయి త్రోబాల్, రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పతకాలు సాధించిన బర్నాల సాయి, భవానీ లను శుక్రవారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చిదిద్దుతున్నామని వీరి స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**భీమవరంలో :** సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపి ప్రజల్లో జాగృతి నింపిన వైతాళికుడు గుర్రం జాషువా అని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. బుధవారం కళాశాలలో గుర్రం జాషువా జయంతి ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గబ్బిలం, పిరదౌసి వంటి రచనలు నాడు సమాజాన్ని తట్టిలేపాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, జి.ఉమమహేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**OCTOBER -2022**

# 18న విజయవాడలో ఉద్యోగ మేళా

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** విజయవాడలో ఎస్‌ఆర్‌ఆర్, సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న ఉద్యోగ మేళా జరుగుతుందని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన తెలిపారు. 2020 నుంచి ఇప్పటి వరకు డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు.

## 18న మెగా జాబ్ మేళా

**విశాలాంధ్ర -భీమవరం:** ఈ నెల 18వ తేదీన విజయవాడ ఎస్.ఆర్.ఆర్, సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో జరిగే జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన కోరారు. శుక్రవారం ఆమె భీమవరంలో ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ 2020, 2021,2022 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులు మేళాలో పాల్గొనవచ్చని లాజిస్టిక్స్, సెక్టార్ కౌన్సిల్ అధ్వర్యంలో జరిగే మేళాలో ఎంపికైన విద్యార్థులు బెంగళూరు, మద్రాసు వంటి నగరాల్లో పనిచేయాలని మరిన్ని వివరాలకు 9866450977, 9177534505 నెంబర్లతో సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

21/10/22

# కళాశాల అభివృద్ధికి విరాళం



కళాశాల అభివృద్ధికి విరాళం అందిస్తున్న సుబ్బరాజు

సాక్షి, భీమవరం: భీమవరం ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన సైన్స్ కోర్సుల అభివృద్ధికి గురువారం సీహెచ్వీ సుబ్బరాజు రూ.50 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసే నిధులతోపాటు దాతల సహకారం కూడా అవసరమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, అధ్యాపకులు డాక్టర్ కె.శ్రీనివాసరావు, పి.అరవిందస్వామి పాల్గొన్నారు.

---

అవి ఇవి అన్నీ

గాలకు చెందిన 108 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ ఎం.జగపతిరాజు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**వీరవాసరం, న్యూస్‌టుడే:** ప్రధానమంత్రి ఉజ్వల్ యోజనలో భాగంగా బాలేపల్లి, మెంటేపూడి, మత్స్యపురిపాలెం గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను సర్పంచి యర్రంశెట్టి శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు.

## కళాశాల అభివృద్ధికి విరాళం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలో ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్సు విభాగాల అభివృద్ధికి శ్రీవేంకటేశ్వర ఫీడ్స్, సీడ్స్ సంస్థ అధినేత సీహెచ్వీ సుబ్బారాజు రూ.50 వేల విరాళం ఇచ్చినట్లు ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన గురువారం తెలిపారు. దాతకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పందుల బెడదపై ఫిర్యాదు

**వీరవాసరం, న్యూస్‌టుడే:** గొల్లలకోడేరులో పందుల బెడద తీవ్రమైందంటూ స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి రమాలీలకు గురువారం ఫిర్యాదు చేశారు. అన్ని వీధుల్లో పందుల సంచారం విచ్చలవిడిగా సాగుతోందని.. వాటి వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీతులసి, ఎంపీటీసీ సభ్యురాలు కె.లక్ష్మి పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల నిషేధంపై అవగాహన

26/10/22

సాక్షి, భీమవరం: క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణంలోని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం, మురుగునీరు, వ్యర్థ పదార్థాల వల్ల కలిగే ఇబ్బందులపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీకేజే ప్రసూన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకుమాని శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, డి.అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

# ప్లాస్టిక్‌ను దూరం చేద్దాం

26/10/22

భీమవరం పట్టణం, న్యూస్ టుడే: ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు ఉపయోగించాలని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పీకేజే ప్రసూన అన్నారు. ప్లాస్టిక్‌ను దూరం చేద్దామంటూ ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శనను భీమవరంలో మంగళవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కె.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మీకాంతం పాల్గొన్నారు.




ప్రదర్శనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు

# ఫిట్ ఇండియాపై అవగాహన కలిగించాలి

29/10/22

విశాలాంధ్ర - భీమవరం: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కె.జె.ప్రసూన అన్నారు. ఎ.పి.స్పోర్ట్స్ అథారిటీ పిలుపు మేరకు శుక్రవారం కళాశాల విద్యార్థులు ఆరోగ్య భారత్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కలిగించి వారిలో చైతన్యం తేవాలన్నారు. అనంతరం విద్యార్థులు ఫిట్ ఇండియా ర్యాలీ నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, ... పాల్గొన్నారు.



**NOVEMBER -2022**

## ఆర్‌ఆర్‌డీవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

జాతిని ఐక్యత వైపునకు మళ్లించే శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్‌ఆర్‌డీవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన అన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా కళాశాలలో ఏక్తాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ యూని ట్ కోఆర్డినేటర్ కాకుమాని శ్రీనివాసరావు, పి రాజశేఖర్, ఎస నత్యానారాయణ, విజయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఆడుతున్నారని , నిబంధనలు పాటించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వారు అన్నారు.ఈ కా... తెలుగుదేశం పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వ..., సర్పంచ్ పిచ్చుక రాజు, టిడిపి కోఆర్డినేటర్ కుక్కునూరు మురళీమోహన్, మ... వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షుడు బాలాజీ, బొల్లు కృష్ణ, ముప్పా... సత్యనారాయణ, కోటగిరి సత్యనారాయణ, పులి శ్రీనివాస్ ,ముప్పాల శివ... విలాసాగరం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐపిసద్వినియోగం చేసుకోవాలి



**విశాలాంధ్ర -భీమవరం:** విద్యార్థులు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం (ఎస్ఐపి) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాలకు చేరుకోవాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. "దీక్షారంభ్" కార్యక్రమంలో భాగంగా డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవా... కళాశాలలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంను ప్రిన్సిపాల్ ప్రారంభించి మాట్లాడు... ఎస్ఐపి కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిపుణులయిన వారితో శిక్షణ అందిస్తా... విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి... ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వా... సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

20/11/22

## ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో....

పట్టణంలోని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో డాక్టర్ ఎ నర్సింహరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వవికాసం పెంపొందించడానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భగా పుస్తక ప్రదర్శన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజె ప్రసూన, ఎస్ లక్ష్మీకాంతం, కేఏ స్వామి, పి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలు దోహదం

**విశాలాంధ్ర -భీమవరం:** విద్యార్థుల్లోని అంతర్లీన సృజనాత్మక శక్తులు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయని డీఎన్నార్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నరసింహ రాజు అన్నారు. శుక్రవారం ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జరిగిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలు నాడూ నేడూ సమాజాన్ని జాగృతం చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అవగాహనతో ఆర్థిక రక్షణ

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** సురక్షితమైన బ్యాంకింగ్ సౌకర్యాలపై అవగాహన పెంచుకుంటే ఆర్థిక రక్షణ పొందవచ్చని భీమవరం పోస్టల్ బ్యాంకు మేనేజర్ సుబ్బారావు అన్నారు. స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బ్యాంకు ఖాతాల్లో అనధికారిక లావాదేవీలపై మూడు రోజుల్లోపు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు.

**క్రీడా పోటీల్లో ప్రతిభ**

**ఆకివీడు, న్యూస్‌టుడే:** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్

# గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపక పోస్టు నియామకం కోసం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పి.జి. చదివిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన తెలిపారు. పి.జి.లో 55 శాతం ఉండాలని, 19వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

**సాక్షి**

## మినీ జాబ్‌మేళాలో 19 మందికి ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 19మంది ఉద్యోగాలకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన చెప్పారు. ఈ జాబ్‌మేళాకు 70 మంది నమోదుచేసుకున్నారని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఏపీఎస్ఎస్‌డీసీ డీఎస్‌పీవో ఎ.కృష్ణారెడ్డికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## DECEMBER -2022

## విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

సాక్షి, భీమవరం : విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ నచ్చిన రంగాన్ని ఎంచుకుని లక్ష్యసాధనకు
కృషి చేయాలని భీమవరం డీఎన్నార్ కళాశాల జియోగ్రఫీ డిపార్ట్‌మెంట్ హెడ్ సోమయ్య

అన్నారు. స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత 21రోజులుగా జరుగుతున్న దీక్షారంభ్ స్టూడెంట్స్ ఇండక్షన్ ప్రోగ్రామ్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన పాల్గొన్నారు.


BEFORE THE
RECOVERY TRI
Ground &First Floo
Street, Dabag
O.
Between:
Union Bank of India, Palako
And
1. Sri Pothuraju Rama Char

విశాలాంధ్ర

...ఎబావాం, ఏపీ సంవర్గక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ... కృష్ణ. ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.డి.ఎస్ కళాశాలలో ముగిసిన దీక్షారంభ్



విశాలాంధ్ర - భీమవరం: దీక్షారంభ్ ప్రోగ్రాం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని డీఎన్నార్ కళాశాల రిసోర్స్ పర్సన్ వి.సోమయ్య అన్నారు. గత ఇరవై రోజులుగా ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న 'దీక్షారంభ్' కార్యక్రమం గురువారం ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దీక్షారంభ్‌లో నేర్చుకున్న అంశాలను సమాజావసరాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల కెరీర్‌కు ఎంతో దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఫెన్సింగ్ పోటీలు

సాక్షి, భీమవరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్ డిగ్రీ కళాశాలల ఫెన్సింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివనాగరాజు పర్యవేక్షణలో నిర్వహించే పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20న జమ్ముకాశ్మీర్‌లో నిర్వహించే అంతర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

**భీమవరంలో ఫెన్సింగ్..** భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో అంతర కళాశాలల ఫెన్సింగ్ పోటీలను భీమవరంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఏకేజే ప్రసూన తెలిపారు. ఈ పోటీల్లో విజేతలు ఈనెల 20న జమ్ములో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

# బరిలో దిగారు సత్తా చాటారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ పరిధి ఫెన్సింగ్ పోటీలు భీమవరంలోని ఆర్ఆర్ డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం జరిగాయి. పలు కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి.కె.జె.ప్రసూన ప్రారంభించారు. క్రీడా శిక్షకులు శివనాగరాజు, టి.వి.నరసింహరాజు, జీడీసీ శేఖర్‌రాజు, రామభద్రిరాజు, ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.వి.కృష్ణమోహన్ తదితరులు పర్యవేక్షించారు.



ఫెన్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రసూన తదితరులు

## మహిళల ఫాయిల్ విభాగంలో ఎంపికైన క్రీడాకారులు

ఆర్.సువర్ణ(ఆదిత్య డిగ్రీ కళాశాల, కాకినాడ) ప్రథమ, పి.బాలసాయి(ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమవరం), ద్వితీయ, ఎ.బిందు మాధవి(ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమవరం) తృతీయ, వి.దుర్గాభవాని(ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రంపచోడవరం) నాల్గోస్థానం

**పురుషుల..** ఆర్.లక్ష్మణుడు(రాజీవ్‌గాంధీ కళాశాల, కాకినాడ)ప్రథమ, కె.వీరవెంకట వరప్రసాద్ (ఆదిత్య, కాకినాడ) ద్వితీయ, జి.విక్టర్‌బాబు(దివ్య డిగ్రీ, ఉండి) తృతీయ.

**పురుషుల సాబ్రి విభాగంలో..** ఎ.శివకుమార్ (డీఎన్నార్, భీమవరం) ప్రథమ, సీహెచ్ ప్రసాద్(సీఎస్ఎన్, భీమవరం) ద్వితీయ, బి.చరణ్ తేజ(ఆర్ఆర్‌డీఎస్ భీమవరం) తృతీయ.

**ఈపీ..** ఎస్.ఉమామహేష్(ప్రియదర్శిని కళాశాల, జగ్గంపేట) ప్రథమ, జె.మహావీర్ (డీఎల్ ఆర్ పీజీ కళాశాల, జి.మామిడాడ) ద్వితీయ, బి.సాయి(ఆర్ఆర్‌డీఎస్ భీమవరం) తృతీయ స్థానంలో నిలిచారు.

## జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ



క్రీడాకారులతో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, జేసీ అరుణ్‌బాబు, తదితరులు

**ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే:** చదువుతో పాటు ఆటపాటల్లోనూ ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆశ్రం వైద్య కళాశాల మైదానంలో గురువారం సీఎం జే జోనల్ స్థాయి బాలబాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అబ్బయ్య చౌదరి, జేసీ అరుణ్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీలకు జిల్లాతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాల జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

**పురుషుల విభాగంలో** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం జట్టు విన్నర్‌గా, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జట్టు రన్నర్‌గా.. **మహిళల విభాగంలో** కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం జట్టు విన్నర్‌గా, ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జట్టు రన్నర్‌గా నిలిచింది.

## బాక్సింగ్ పోటీల్లో విజేతలు వీరే..

**రాజోలు:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన బాక్సింగ్ పోటీల విజేతలను రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయి బాబా శనివారం ప్రకటించారు. మహిళల కేటగిరీ వివిధ విభాగాల్లో కె.శైలజ, కె.మాధవి (ఎస్‌వీకేడీఎస్ కళాశాల, పెనుగొండ), పి.కావ్య (కేఎస్ఎన్ఆర్ కళాశాల, పెనుమంత్ర), కె.పుణ్యవతి (ఎస్‌కేవీటీ కళాశాల, రాజమహేంద్రవరం), కె.అనిత (ఆదిత్య కళాశాల, తుని), ఎస్.నజ్రీన్ (ఆర్ట్స్ కళాశాల, రాజమహేంద్రవరం), జి.వరలక్ష్మి, కె.కిషోర్, ఎం.విజయ రామారావు (వినంద కళాశాల, తుని), జి.లక్ష్మి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తుని), కె.నాగమల్లేశ్వరి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజోలు) ప్రథమ స్థానాలు సాధించారు. బాలుర కేటగిరీల్లో సీహెచ్ మనోహర్, సీహెచ్ కుమార్ (దీప్తి కళాశాల, మామిడికుదురు), ఆదినారాయణ( ఎంపీఎస్‌జేఎస్ అండ్ ఆర్‌వీఆర్ కళాశాల, మలికిపురం ), కె.రమేష్, ఎ.కుమార్ (డీఎన్ఆర్ కళాశాల, భీమవరం), సీహెచ్ పర్వీరాజ్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తపేట), కె.రాజేష్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజోలు), కె.కుమార్ (ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాల, భీమవరం), ఎస్.నమురుద్దీన్ (ప్రభుత్వ కళాశాల, రాజమహేంద్రవరం), జె.మహావీర్ (డీఎల్ఆర్ పీజీ కళాశాల, గొల్లల మామిడాడ) ప్రథమ స్థానాలు సాధించారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ మొదటి స్థానంలో పెనుగొండ ఎస్‌వీకేపీఎస్ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, రెండో స్థానంలో రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచాయి.

## భీమవరంలో జనవరి 3న మెగా జాబ్ మేళా

**సాక్షి, భీమవరం:** నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారీగా మెగా జాబ్ మేళాలు నిర్వహించేలా చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. దీనిలో భాగంగా జనవరి 3న భీమవరంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ డిపార్ట్‌మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. జాబ్ మేళాలో 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 755 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేళాలో పదో తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ వంటి విద్యార్హతలు కలిగిన 18–35ఏళ్ల వయసుగల అభ్యర్థులు అర్హులని, ఇతర వివరాల కోసం 86885 94244, 89196 84670 నెంబర్లలో సంప్రదించాలని ఎమ్మెల్యే తెలిపారు.

# 3న ఉద్యోగ మేళా

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జనవరి 3న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ మేళాలో 755 మందికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేశారన్నారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత ఉన్న 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు.

# 3న మెగా జాబ్ మేళా

సాక్షి, భీమవరం: భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి 3న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ డిపార్ట్‌మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే మేళాలో 14 కంపెనీల ప్రతినిధులు హాజరై 755 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. మేళాలో పాల్గొనే అభ్యర్థులు 10వ తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్ విద్యార్హతలు కలిగిన 35 ఏళ్ల వయసులోపు కలిగిన అభ్యర్థులు అర్హులని ప్రిన్సిపాల్ ప్రసూన చెప్పారు.